తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి: 03 | సంచిక : 3 | హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి | ఆదివారం 29-6-2025 | పేజీలు : 12 | వెల:రూ.5/

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur


### జులై 1న బీజేపీ
## రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక..



హైదరాబాద్: భారతీయ జనతా పారీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు రేపు నోటిఫికేషన్ వెలువడనుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్ని కోసం ఎల్లుండి నామినేషన్ వేయనున్నారు. జులై ఒకటవ తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. నెలల తరబడి వాయిదా పడిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి ఎన్నికపై మొత్తానికి క్లారిటీ వచ్చింది. లాబీయింగ్, అంతర్గత యుక్తులకు ఆజ్యం పోసిన అనిశ్చితికి ముగింపు పలికేందుకు పార్టీ హైకమాండ్ తేదీపై నిర్ణయం తీసుకున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యాలయం, పార్లమెంటరీ కోర్ బృందాలు వెల్లడించాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు, ఆ తర్వాత జరిగే ఎన్నికలకు సన్నాహాలు ముమ్మరం చేస్తున్నందున పార్టీకి నాయకత్వం వహించడానికి ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై మిగతా 2

### పీజేఆర్ ఫ్లైఓవర్‌ను
# ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి






హైదరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి

ఔటర్ రింగ్ రోడ్ (కొండాపూర్‌లను అనుసంధానించే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దివంగత పి జనార్దన్ రెడ్డి పేరు మీద ఉన్న శిల్పా లేఅవుట్ స్టేజ్‌౹౹ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిశనివారం ప్రారంభించారు. రూ.182.72 కోట్ల వ్యయంతో కొండాపూర్ నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు వరుసలు, 24 మీటర్ల వెడల్పు, 1.2 కిలో మీటర్ల పొడవుతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్-2 అందుబాటులోకి రావడంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గనుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధి కోసం నగరానికి ఎంతో మంది వస్తుంటారని, పేదలు ఎప్పుడు పిలిచినా పలికే నాయుడికి పీజేఆర్ పేరు సంపాదించారని మిగతా 2

### ఈ-ఓటింగ్'.. తొలిసారిగా
## 'మొబైల్ యాప్' ద్వారా ఓటు





న్యూఢిల్లీ తెలుగు వెలుగు ప్రతినిధి ఎన్నికల ప్రక్రియలో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్న ఎన్నికల సంఘం తాజాగా ఆన్‌లైన్ ద్వారా ఓటు హక్కు విని యోగించుకునే అవకాశం కల్పించింది. ఇందుకోసం ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా బిహార్‌లో ఆరు మున్సిపల్ కౌన్సిళ్లకు జరిగిన ఎన్నికల్లో దీన్ని వికలాంగులు, గర్భిణీలు, వలస కార్మికులతో పాటు ఇతరుల కోసం ఈ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు బిహార్ మిగతా 7

## కాల్పుల విరమణ ఉల్లంఘన

ఒకరు మృతి, 13మందికి గాయాలు



2



# ఏపీలో మహిళలకు గుడ్ న్యూస్..

అమరావతి,తెలుగు వెలుగు ప్రతినిధి సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళా శక్తి పేరిట ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం హామీపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇవాళ (శనివారం) ఉండవల్లిలోని తన నివాసంలో మహిళలకు ఉచిత బస్సు పథకంపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ఈ పథకం అమలు చేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్లుగా బస్సులు నడిపించాలని సూచించారు. తమ ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15వ తేదీ నుంచే ఈ పథకం అమలు చేయాలని తెలిపారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ, ఏసీ బస్సులే ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశఅలాగే.. మున్సిపల్, పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో సమీక్షకు మంత్రి నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచామని సీఎం చంద్రబాబు తెలిపారు. వారంలో రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలుస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు, విశాఖపట్నంలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు, రాజమండ్రి ప్లాంట్లకు టెండర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ప్లాంట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. మున్సిపాలిటీల్లో ఆధునిక యంత్రాల కొనుగోలుకు రూ.225 కోట్లు కేటాయించామని తెలిపారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

### మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు
## మోదీ నివాళులు



2

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని పీ.వీ. నరసింహారావ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆయనకు నివాళులు అర్పించారు. అభివృద్ధి పథంలో కీలకమైన దశలో ఆయన సమర్థవంతమైన నాయకత్వానికి భారతదేశం ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతోందని ఆయన అన్నారు. ఆయన తెలివితేటలు, జ్ఞానం, పండిత మిగతా 2

### టీవీ ఛానెల్ ప్రధాన
## కార్యాలయంపై దాడి గర్హనీయం

### పవన్ కల్యాణ్



2

## రెండవరోజు కదిలిన జగన్నాథ
# రథచక్రాలు రథయాత్ర



పూరి: ఒడిశాలోని పూరిలో జగన్నాథుని రథయాత్ర శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. దీంతో లక్షలాది మంది భక్తులు తరలి వచ్చారు. శుక్రవారం ఉదయం జగన్నా థుడు, దేవత సుభద్ర, బలభద్రుడి చెక్క విగ్రహా లను ఆలయం నుంచి రథాలపైకి ఎక్కిం చారు. ఆ తర్వాత రథాలను లాగడం ప్రారంభించారు. సాయం త్రం 4:08 గంటలకు బలభద్రుని తలధ్వజ రథం మొదట బయలు దేరింది. తర్వాత సుభద్ర దేవి దర్ప దలన్ రథం, చివరకు జగన్నాథుని నంది ఘోష రథం బయలుదేరాయి. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన పూరీ జగన్నాథుని రథయాత్ర శుక్రవారం లక్షలాది భక్తుల జైజగన్నాథ్ నామస్మరణతో ప్రారంభ మైంది. 12 రోజుల పాటు సాగనున్న ఈ యాత్రవేడుకలో శుక్రవారం మొదటి రోజే దాదాపు 10 లక్షల మంది పూరీ క్షేత్రానికి మిగతా 2

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## సాగునీటి ప్రైవేటీకరణ దిశలో బనకచర్ల ప్రాజెక్టు

%ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తానంటుంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటి రంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. అందుకు భిన్నంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుంటుంది! కానీ గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగు నీటి ప్రాజెక్టులు వ్యవసాయాభివృద్ధికి తోడ్పడకపోగా కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక రహస్యం ఏమిటనే సందేహం కలిగితీరుతుంది. ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం కోసమా? లేదా ప్రమాదకరమైన సాగునీటి ప్రైవేటీకరణ కోసమా?బనకచర్ల ప్రాజెక్టు ఎందుకుగోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండు వేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జల హారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం (టన్నెల్) తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం, పొరుగు రాష్ట్రాలతో వివాదాలు తెచ్చుకోవడం అవసరమా? అంటూ కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ మనగడకు నిత్యం ఆక్సిజన్ అందిస్తున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారు?బనకచర్ల ప్రాజెక్టును మూడు దశల్లో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో ప్రస్తుతం వున్న పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని 17,500 నుండి 38,000 క్యూసెక్కులకు పెంచుతారు. పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తూ కేంద్ర కేబినెట్ గత ఆగస్టులో తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించలేదు. 41 మీటర్ల వరకే నీరు వుంటే 42 మీటర్ల నుంచి బనకచర్ల ప్రాజెక్టుకు నీరు తరలిస్తామనడం ఎలా సాధ్యం? అలాగే రెండో దశలో కొత్తగా పల్నాడు జిల్లాలోని బొల్లాపల్లి దగ్గర 150 టిఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ నిర్మించాలి. దీనివల్ల బొల్లాపల్లి మండలంలో 15 గ్రామాలు నీటి మునుగుతాయి. వీరికి పునరావాసం కల్పించాలి. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకే ఇప్పటికీ పరిహారం, మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడంతో వారు పోరాడుతున్నారు.

# కదిలిన జగన్నాథ రథచక్రాలు రథయాత్ర

మొదటి పేజీ తరువాయి

చేరుకున్నారని అధికార వర్గాలు అంచనా వేశాయి. 12 వ శతాబ్దం నాటి ఈ క్షేత్రంలో గుడించ ఆలయం వైపు 2.6 కిమీ పొడవునా రథాలని వేలాది మంది భక్తులు తాళ్లతో లాగుతూ ముందుకు కదిలారు. ఇదే రథయాత్రలో ప్రధాన ఘట్టం.ఒడిశా గవర్నర్ హరిబాబు కంభంపాటి , ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, ఇతర ప్రముఖులు జగన్నాథ, దేవీ సుభద్ర, బలభద్ర రథాలను లాగుతూ ముందుకు కదిలారు. భక్తులు బాకాలు, శంఖాలు ఊదుతూ, తాళాలు కొడుతూ జై జగన్నాథ్ , హరి బోల్ నినాదాల హోరెత్తించగా రథాలు ముందుకు కదిలాయి. సాయంత్రం 4.08 గంటలకు బలభద్ర దేవుని తలడ్వాజా రథం యాత్ర మొదట ప్రారంభమైంది.ఆ తరువాత దేవీ సుభద్ర దర్పదలన్ రథం, చివరకు జగన్నాథ్ నందిఘోష్ రథం ముందుకు సాగాయి. భక్తులు రథాలు లాగుతుండగా, దేవతా మూర్తుల వద్ద పూజార్లు పూజలు చేయడం కనిపించింది. గ్రాండ్ రోడ్డు మీదుగా ఈ ఊరేగింపు సాగింది. . పూరీ రాజుగా వంశపారంపర్య కీర్తి పొందిన గజపతి మహారాజా దివ్యసంఘదేవ్ మూడు రథాలను పహన్రా అనే సంప్రదాయంతో రథాలను తుడిచారు. భక్తులు రథాలను లాగే ముందు వాటికి రంగురంగుల కొయ్య గుర్రాలను అమర్చారు. అంతకు ముందు పూరీ రాజు బలభద్ర, దేవీ సుభద్ర, భగవాన్ జగన్నాథ్ మూర్తులకు రెండున్నర గంటల సేపు పహండీ సంప్రదాయ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూల విరాట్టులైన మూడు కొయ్య విగ్రహాలను జగన్నాథ ఆలయం నుంచి తరలించి రథాల వద్దకు తీసుకు వచ్చారు. ఒడిశా నృత్యకళాకారిణులు, జానపద కళాకారులు, ఇంకా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు దేవతా మూర్తుల ముందు ప్రదర్శనలు చేశారు. గోవర్ధన్ పీఠం శంకరాచార్య , స్వామీ నిశ్చలానంద సరస్వతి, శిష్య బృందాలతో దేవతా మూర్తుల రథాలను సందర్శించి పూజలు చేశారు. 81 ఏళ్ల వయోవృద్ధులు ,శంకరాచార్య వీల్‌చైర్‌లో వచ్చి రథాయాత్ర వేడుకల్లో పాల్గొనడం విశేషం.కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్, గజేంద్ర సింగ్ షెకావత్, పూరీ ఎంపి సంబిత్ పాత్ర, ఒడిశా రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పహండీ పూజల్లో పాల్గొన్నారు. ఈ యాత్రకు 10 వేల మంది పోలీసులు, కేంద్ర సాయుధ సోలీసులు, ఎన్ఎస్‌జి తదితర బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేశారు. రథాయాత్ర సజావుగా సాగేందుకు తగిన భద్రత ఏర్పాట్లు చేశామని, జనం రద్దీని పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి వీలుగా ఏఐ సాంకేతికతతో 275 సిసిటివి కెమెరాలను అమర్చామని డిజిపి వైబి ఖురానియా పాత్రికేయులకు వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని ఎడిజిపి (లా అండ్ ఆర్డర్ ) సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్ఎస్‌జి స్నిపర్స్, కోస్తా రక్షణ డ్రోన్లు, యాంటీ డ్రోన్ వ్యవస్థలు , కెనైన్ టీమ్స్, తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థల సహాయం కూడా ఒడిశా పోలీస్‌తో సమన్వయం చేసుకుని పనిచేస్తున్నాయి.

## పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజీగా కనిపించేదని, హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పీజేఆర్ చేసిన కృషి మరవలేనిదని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. పీజేఆర్ చేసిన కృషి వల్లే హైదరాబాద్ కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయని, గచ్చిబౌలి ప్రాంతం ఐటీ కంపెనీలకు ప్రసిద్ధిగా మారిందని ఆయన చెప్పారు.పీజేఆర్ కృషితోనే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైందని, హైటెక్ సిటీకి కాంగ్రెస్ హయంలోనే నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి శంకుస్థాపన చేస్తే, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారని సీఎం పేర్కొన్నారు. ప్రపంచంలోని న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలని,స

ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా మా యజ్ఞం ఆగదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంలో తమతో అందరూ కలిసి వస్తున్నారని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం పెరిగిపోయి జీవించలేని పరిస్థితి వచ్చిందని, ఒక ప్రణాళిక లేకపోవడం వల్లే ఢిల్లీలో కాలుష్యం పెరిగిందని రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడారు. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి పాఠాలు నేర్చుకుని మనం ఒక ప్రణాళికతో వెళ్లాలని సూచించారు సీఎం అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధికి ఆటంకాలు తాత్కాలికమే అని, ఆ ఆటంకాలను అధిగమించి కంచె గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తానే కొత్త కంపెనీలతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయని ఆయన చెప్పారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు మోదీ నివాళులు

మొదటి పేజీ తరువాయి

స్వభావాన్ని కూడా విస్తృతంగా ఆరాధిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం తీవ్రమైన చెల్లింపుల బ్యాలెన్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో, ఆర్థిక వ్యవస్థపై రాష్ట్ర నియంత్రణను ఆయన తొలగించి, దానిని ప్రైవేట్ సంస్థలకు తెరిచి ఉంచినందున, 1991-96లో పీ.వీ. నరసింహారావు ప్రధానమంత్రి పదవి దేశ ఆర్థిక ప్రయాణంలో అత్యంత నిర్ణయాత్మక కాలంగా పరిగణించబడుతుంది. ఇది గతంలో చూసిన దానికంటే మెరుగైన వృద్ధి యుగానికి మార్గం సుగమం చేసింది. గత సంవత్సరం మోడీ ప్రభుత్వం ఆయనకు మరణానంతరం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రదానం చేసింది.


# కాల్పుల విరమణ ఉల్లంఘన -

బీరుట్ : లెబనాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించింది. చాలా కాలం తర్వాత లెబనాన్‌పై ఏకపక్షంగా నివాస భవంతిపై వైమానిక దాడులకు దిగింది. శుక్రవారం రాత్రి జరిగిన దాడిలో ఒక మహిళ మరణించగా, డజనుమందికి పైగా గాయపడ్డారని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. నబతియా ప్రాంతంలో నివాస భవంతిని లక్ష్యంగా చేసుకుని ఈ వైమానిక దాడి జరిగిందని, నగర శివార్లలో జరిగిన దాడుల్లో మరో ఏడుగురు గాయపడ్డారని లెబనాన్ ప్రభుత్వ వార్తా సంస్థ నేషనల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఆకాశంలో విమానాల రొద వినబడుతుండగా, దాడులు జరిగిన ప్రాంతంలో కొండపై నుండి దట్టంగా పొగ కమ్ముకోవడం కనిపిస్తోంది. ఈ మేరకు మీడియా ఫుటేజీ విడుదల చేసింది.ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించింది : లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్‌తాజాగా దాడులకు పాల్పడడం ద్వారా ఇప్పటికే ఉభయపక్షాలు నవంబరులో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లైందని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ విమర్శించారు. దక్షిణ లెబనాన్‌లో ఎలాంటి ప్రభుత్వ ఆయుధాలు లేదా పోరు బాట పట్టే కార్యకర్తలు వుండరాదని కాల్పుల విరమణ ఒప్పందం పేర్కొంటోంది. ఇజ్రాయిల్ సైనికులు దక్షిణ లెబనాన్‌ను వీడాలని స్పష్టం చేస్తోంది. ఎందుకంటే అక్కడ లెబనాన్ బలగాలను మోహరించాల్సి వుంది. లెబనాన్-ఇజ్రాయిల్ సరిహద్దులో కాల్పులు నిలిచిపోవాల్సి వుంటుంది. నబతియా గవర్నరేట్‌లోని బెల్‌ఫోర్ట్ ప్రాంతంలో హిజ్బుల్లా తమ రక్షణ వ్యవస్థ కోసం ఉపయోగించుకునే భూగర్భ స్థావరంపై తమ సైనికులు దాడి చేశారని ఇజ్రాయిల్ ఆర్మీ చెబుతోంది. ఒప్పందాన్ని ఉల్లంఘించి కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు హిజ్బుల్లా ప్రయత్నిస్తోందని ఆరోపిస్తోంది. ఒప్పందం నేపథ్యంలో ఏడాదికి పైగా ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య కాల్పులు నిలిచిపోగా, రెండు మాసాల నుండి యుద్ధం ఆగిపోయింది. తాజాగా దాడులు చేయడం ద్వారా ఇజ్రాయిల్ మరోసారి తన దురహంకార పూరిత వైఖరిని బయటపెట్టుకుంది.

## గగన్‌యాన్‌కు తొలి అడుగు'..

దిల్లీ డెక్కన్ న్యూస్:శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణాన్ని.. భారత మానవసహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగుగా ప్రధాని నరేంద్ర మోదీపే ర్కొన్నారు. శుక్లా చరిత్రాత్మక యాత్ర కేవలం రోదసికే పరిమితం కాలేదని, వికసిత్ భారత్ వైపు సాగుతున్న ప్రయాణానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ('లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 'భారత్ మాతా కీ జై' నినాదాలతో 'ఐఎస్ఎస్' మార్మోగింది."మిషన్‌లో భాగంగా మీరు ప్రస్తుతం భారత్‌కు చాలా దూరంగా ఉన్నప్పటికీ.. దేశవాసుల హృదయానికి దగ్గరగా ఉన్నారు. మీ రోదసి ప్రయాణం నవ శకానికి నాంది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది" అని శుభాంశును ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే శుభాంశు స్పందిస్తూ.. ఇదంతా తానొక్కడి ఘనత కాదని, యావత్ దేశం సమష్టి విజయమని చెప్పారు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. ఇక్కడినుంచి మొదటిసారి మన దేశాన్ని చూసినప్పుడు.. అది మ్యాప్‌లో కంటే చాలా పెద్దదిగా, గొప్పగా కనిపించింది. ఈ భూమి అంతా మన నివాసంగా, మనమంతా దాని సభ్యులుగా అనిపిస్తోంది. సరిహద్దులు, విభజన రేఖలు లేని ఏకత్వ భావన కలుగుతోంది" అని అన్నారుయాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా సహా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ -విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు అంతరిక్షంలోకి వెళ్లారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 'ఐఎస్-ఎస్'కు చేరుకుంది. డాకింగ్ అనంతరం వీరంతా అందులోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా 14 రోజులపాటు అక్కడే గడపనున్నారు.

# న్యాయమూర్తులపై ట్రంప్‌కు భారీ విజయం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అమెరికా సుప్రీం కోరునుంచి భారీ ఉపశమనం లభించింది. దేశవ్యాప్తంగా తన అధికారాలను అడ్డుకునే న్యాయమూర్తుల సామర్థ్యాన్ని అరికట్టడం ద్వారా సుప్రీంకోర్టు తనకు భారీ విజయం దక్కిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అధ్యక్షుడి కార్యనిర్వాహక ఉత్తర్వుల అమలును అడ్డుకుంటున్న కోర్టు అధికారులకు సుప్రీం కోర్టు కోత విధించారు. ట్రయల్ కోర్టులు, ఏకసభ్య ధర్మాసనాల అధికారాలకు సర్వోన్నత న్యాయస్థానం చెక్ పెట్టింది. జాతీయ స్థాయిలో ప్రభావితం చూపేలా ఆదేశాలిచ్చే అధికారం లేదని స్పష్టం చేసింది. అమెరికా గడ్డపై జన్మించిన పిల్లలకు ఆటోమేటిక్ పౌరసత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వు రాజ్యాంగబద్ధతపెసుప్రీంకోర్టు తీర్పు ఇవ్వలేదు. సుప్రీం కోర్టు చిరస్మరణీయమైనదంటూ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో జన్మతః పౌరసత్వం రద్దుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ట్రంప్ ఆదేశాలను వ్యతిరేకిస్తూ పలు రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ట్రంప్ ఆదేశాలను నిలిపివేస్తూ న్యాయస్థానాలు ఇంజంక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. దిగువ కోర్టుల ఆర్డర్లను సవాల్ చేస్తూ డొనాల్డ్ ట్రంప్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు."ఇది ఒక అద్భుతమైన విజయం" అని ట్రంప్ వైట్ హౌస్‌లో హడావిడిగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విలేకరులతో అన్నారు. "ఈ తీర్పుకు నేను మరోసారి సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలియజేయాల నుకుంటున్నాను." అని ట్రంప్ పేర్కొన్నారు. పోడియం వద్ద ట్రంప్ పక్కన నిలబడి ఉన్న యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండ మాట్లాడుతూ, ఈ తీర్పు "మొత్తం దేశవ్యాప్తంగా అధ్యక్షుడు ట్రంప్ విధానాలను కొట్టిపారేసే మోసపూరిత న్యాయమూర్తులను" ఆపివేస్తుందని అన్నారు. డెమొక్రాట్లు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించారు.ట్రంప్ తన రెండవ పదవీకాలంలో అధ్యక్ష అధికార సరిహద్దులను దాటుతున్నందున ఇది అతనికి ధైర్యం ఇస్తుందని అన్నారు. సెనేట్ డెమొక్రటిక్ నాయకుడు చక్ షుమెందీనిని "అధికారవాదం వైపు భయంకరమైన అడుగు" అని అభివర్ణించారు. అయితే, వైట్ హౌస్‌లో అధికార కేంద్రీకరణ గురించి ఆందోళనలను ట్రంప్ తోసిపుచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో %టా+దీూ%-నేపథ్య పాఠాల నుండి తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంపిక చేసుకోవడానికి అనుమతించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన "గొప్ప తీర్పు"ను ట్రంప్ విడిగా ప్రశంసించారు. జన్మతః పౌరసత్వంపై ట్రంప్ తీసుకున్న కార్యనిర్వాహక ఉత్తర్వు, జనవరిలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి దేశవ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తులు, డెమొక్రాటిక్, రిపబ్లికన్ నియామకాలు అడ్డుకున్న అనేక చర్యలలో ఒకటిగా ఉన్న విషయం తెలిసిందే.

### టీవీ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై

## దాడి గర్హనీయం: పవన్ కల్యాణ్

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఓ టీవీ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఖండించారు. ఇది గర్హనీయమైన చర్య అన్నారు. మీడియాలో ప్రసారమయ్యే, పత్రికల్లో ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలుంటే నిరసన తెలిపేందుకు ఓ విధానముందని, అందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదని అన్నారు. న్యూస్ ఛానెల్‌పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు.

# జులై 1న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక..

తీవ్రమైన ఊహాగానాలు చెలరేగాయి. ఆసక్తికరంగా, ఈ పదవికి పోటీ పడుతున్న వారిలో ఎక్కువ మంది ఎంపీలు ఉంటారని చెబుతున్నారు. ఈ సుదీర్ఘ నిరీక్షణ అభ్యర్థులలో ఉద్రిక్తతలను పెంచింది.అదే సమయంలో కేడర్‌ను ఉత్తేజపరిచింది. బీజేపీ ఎన్నికల వ్యూహాన్ని రూపొందించడంలో నాయకత్వ మార్పు కీలకమని పార్టీ కేడర్ భావిస్తోంది. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఈ పదవి కోసం పోటీ పడుతున్నారు. ఇద్దరు నాయకులు ఢిల్లీలోని కేంద్ర నాయకత్వంతో లాబీయింగ్ చేయడంతో పాటు రాష్ట్ర సీనియర్ నాయకులను సంప్రదించడం వంటి బహుళ స్థాయిలలో ప్రయత్నాలు చేస్తున్నారని బీజేపీ వర్గాలు తెలిపాయి. పార్టీ నాయకత్వం బీసీ సామాజికవర్గం నుండి అభ్యర్థిని నియమించాలని మొగ్గు చూపుతున్నట్లు కాషాయం పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. ఇది ఈటల రాజేందర్, అరవింద్ ఇద్దరి ఆశలను మరింత పెంచింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఈ నిర్ణయం తీసుకున్న సమయం, పార్టీలోని చాలా మంది ఆలోచనాత్మక రాజకీయ సందేశాన్ని పంపడానికి, కింది స్థాయి కార్యకర్తలను సమీకరించడానికి ఉద్దేశించిన చర్యగా భావిస్తున్నారు.మహిళా నాయకురాలికి ఈ పదవి ఇవ్వడం గురించి కూడా చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరును ఎంపికగా ప్రస్తావించారు. నాయకత్వంలోని మరో వర్గం మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచందర్ రావుకు మద్దతు ఇస్తున్నట్లు చెబుతున్నారు. హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేరు కూడా చర్చల్లో ప్రముఖంగా కనిపిస్తుంది. పార్టీ రాష్ట్ర చీఫ్ పదవిని చేపట్టమని అడిగితే సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారని అంతర్గత వర్గాలు చెబుతున్నాయి. జూలై 1 సమీపిస్తున్న కొద్దీ, బీజేపీ శ్రేణుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు కేడర్‌ను ఉత్తేజపరిచేందుకు, మంది భావిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందో చూడాలి.జేపీ నడ్డా తర్వాత భారతీయ జనతా పార్టీ (బిజెపి) తదుపరి జాతీయ అధ్యక్షుడు ఎవరు? ఈ ప్రశ్నపై గత కొన్ని నెలలుగా ఉత్కంఠ అలాగే ఉంది. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు నడ్డా పదవీకాలం జూన్ 2023 లో ముగియాల్సి ఉంది,

## స్థానిక నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు



తెలుగు వెలుగు, ప్రతినిధి

గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్‌గా దశరథ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, గుమ్మడిదల తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ దశరథను శాలువాతో సత్కరించి,హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ దశరథ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, స్థానికుల సహకారం ఎంతో అవసరమని, అందరి సహకారంతో మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య, కొండల్ రెడ్డి,సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, నర్సింలు, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్.



తెలుగు వెలుగు, ప్రతినిధి

తెలంగాణ సచివాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు ఈరోజు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలు, మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి గారితో చర్చించారు. మంత్రి గారు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



## జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్'ను కలిసిన బొల్లారం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



తెలుగు వెలుగు, ప్రతినిధి

రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి గారిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు శనివారం నగరంలో పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా ఇన్చార్జ్, మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చంద్రారెడ్డి గారు వివేక్ గారిని ఘనంగా సన్మానించారు. పటాన్చెరువు నియోజకవర్గంలో పరిశ్రమలు పెద్ద సంఖ్యలో ఉన్న కారణంగా సీఎం రేవంత్ రెడ్డి గారు ఇన్చార్జి, మంత్రిగా నియమించడంపై సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా ఇన్చార్జి, మంత్రి నియోజకవర్గం నాయకులకు సూచించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క కార్మికునికి పరిశ్రమలలో ఈఎస్ఐ, పిఎఫ్ అందించాలని, లేనిపక్షంలో చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి గారు నాయకులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ గారు, మున్సిపల్ నాయకులు సంపత్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ రాజు గారు, చక్రపాణి గారు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ గారు, యువజన నాయకులు బషీర్ గారు, ఇమ్రాన్ గారు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా స్వేచ్ఛపై బీఆర్ఎస్ 'మహా' దారుణం..

**కథనాలు చెబితే దాడులు చేస్తారా..**
**పత్రికా స్వేచ్ఛను ఇలా హరిస్తారా..**
**బీఆర్ఎస్ కార్యకర్తలా.. రాజకీయ గుండాలా..?**
**మహా టీవీ ఛానల్ కార్యాలయం పై దాడి హేయనీయం**
**తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు..**
**ఇది అత్యంత దారుణం: జర్నలిస్ట్ కేపి**

తెలుగు వెలుగు, ప్రతినిధి

పత్రికలు, చానళ్లు.. విషయాలను వెలుగులోకి తెస్తాయి.. వాటిలో తప్పులు ఉంటే కౌంటర్ ఇవ్వాలి.. లేదా ప్రశ్నించాలి.. న్యాయబద్ధంగా పోరాడాలి.. కానీ బీఆర్ఎస్ నాయకులు రాజకీయ గుండాలా వ్యవహరించారు.. పత్రికా స్వేచ్ఛపై దాడికి పూనుకున్నారు.. రాళ్లతో కొట్టి మహా టీవీ ఛానల్ కార్యాలయాన్ని బద్దలు చేశారు. రాజధాని వేదికగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేసిన ఈ పని పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఇదీ దారుణం..

ప్రస్తుతం ట్రెండిగ్ లో ఉన్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మహా టీవీ ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం బీఆర్ఎస్ యువనేత, మాజీమంత్రి కేటీఆర్ కు వ్యతిరేకంగా ఉంది. దీనితో ఆగ్రహించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా హైదరాబాదులోని మహా టీవీ ఛానల్ పై దాడి చేశారు. రాళ్లతో కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. నూటికి నూరుపాళ్ళు ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమేనని జనం విమర్శిస్తున్నారు. ఒకవేళ ప్రచురించిన కథనం తప్పుగా ఉంటే కౌంటర్ అవకాశం ఉంది. కానీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ గుండాలలా వ్యవహరిస్తూ ఆ పార్టీ వర్గాలు చేసిన పని ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిని జర్నలిస్టు సంఘాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయి. షాద్ నగర్ జర్నలిస్టు నాయకుడు కె.పి ఈ వ్యవహారం పై స్పందిస్తూ ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని అన్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



### ఐదు రోజుల నుంచి ఎలాంటి ట్రీట్మెంట్ చేయకపోవడంతో
## ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు

తెలుగు వెలుగు, ప్రతినిధి

బొల్లారం మున్సిపాలిటీ గాంధీనగర్ కాలనీ చెందిన లక్ష్మయ్య బిడ్డ జ్యోతి ఆమె భర్త రాజు 35 సంవత్సరాలు వయసు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి కోమాలోకి వెళ్లిపోవడం జరిగింది. వీళ్ళు పేదవాళ్లు కావడంతో సంగారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ తరలించడం జరిగింది. అక్కడ ఐదు రోజుల నుంచి ఎలాంటి ట్రీట్మెంట్ చేయకపోవడంతో ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు అక్కడ ఇప్పటికి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు ఊర్లో సొంత భూమి అమ్మి ట్రీట్మెంట్ చేయిస్తున్నారు. అయినా ఇంకా మూడు లక్షల రూపాయలు కావాలి వాళ్లకి ఏదైనా సాయం చేయమని కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి గారికి వెళ్లి అడగడం జరిగింది ఆనంద్ కృష్ణారెడ్డి వాళ్ల మాటలు విన్న తర్వాత స్వయంగా హాస్పిటల్ దగ్గరికి వెళ్లి ఆయన పరిస్థితి తెలుసుకొని తన వంతుగా పదివేల రూపాయలు సాయం చేసి తనలా మరో పదిమందిని సాయం చేయమని కోరడం



జరిగింది. అలాగే రాజు భార్యకు ఆనంద్ కృష్ణారెడ్డి ధైర్యంగా ఉండమ్మా మీ భర్త తొందరగా మీ మంచిగా మీ ఇంటికి వస్తాడు అని చెప్పి ఓదార్చి రావడం జరిగింది.

## మీడియానే లక్ష్యమా..

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్**



తెలుగు వెలుగు, ప్రతినిధి

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పత్రిక సంస్థలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, పాత్రికేయులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశారు. కాంగ్రెస్ వచ్చాక పత్రికా వ్యవస్థకు స్వేచ్ఛ వచ్చింది. బీఆర్ఎస్ హయాంలో మీడియా సంస్థలు, పాత్రికేయులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలుసు కానీ ప్రతిపక్షంలో ఉండి కూడా పత్రికా స్వేచ్ఛపై దాడికి పూనుకోవడం సరైన నిర్ణయం కాదు. దాడికి పాల్పడ్డ ప్రతి ఒక్కరు శిక్షార్హులే. కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది.కానీ బీఆర్ఎస్ మాత్రం ఇప్పటికీ పాత్రికేయుల మీద, మీడియా సంస్థల మీద దాడులు మానడం లేదు. దీని పర్యవసానం తీవ్రంగా ఉంటుంది.. ల

## సంస్కారహీనులు.. మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



తెలుగు వెలుగు, ప్రతినిధి

తెలంగాణ పోరాటంలో అన్నీతామై ముందుకు నడిచి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన పాత్రికేయ వ్యవస్థపై బీఆర్ఎస్ దాడి అమానుషం. దీనికి పార్టీ అధినేత కేసిఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ లు కచ్చితంగా బాధ్యత వహించాలి. పత్రికలే లేకపోతే తెలంగాణ ఉద్యమం ముందుకు నడిచేదే కాదు. మీడియా సంస్థలు, పాత్రికేయులు కూడా తెలంగాణ ఉద్యమంలో భాగమే. అలాంటి వారిపై ఇలా దాడులకు పూనుకోవడం అత్యంత దారుణమైన చర్య. దీనిని ప్రభుత్వం వదిలిపెట్టకూడదు. కచ్చితంగా శిక్షించి తీరాల్సిందే..

## మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై దాడి గర్హనీయం....



హైదరాబాద్ లోని మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై చోటు చేసుకున్న దాడి గర్హనీయం. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే తెలియచేసే విధానం ఒకటి ఉంటుందని కానీ ఇందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదు. మహా న్యూస్ ఛానెల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు తప్పనిసరిగా ఖండించాలి. ఈ దాడికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.నరసింహారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్

## పదేళ్ల కాలంలో చేసిందే మళ్ళీ చేస్తున్నారు

**అధికారం కోల్పోయి జీర్ణించుచుకోలేక అడ్డగోలు దాడులు**



తెలుగు వెలుగు, ప్రతినిధి

కార్యాలయంపై టిఆర్ఎస్ దాడి పిరికిపంద చర్యకాంగ్రెస్ నాయకులు సీతారాంపదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు వ్యతిరేకంగా ప్రసారమాధ్యమాల్లో కథనాలు వెలువడినప్పుడు ఇదేవిధంగా దౌర్జన్యం చేశారని, అధికారం కోల్పోయిన తర్వాత కూడా మీడియా పై దాడి చేస్తూ అదే పంట కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాం మండిపడ్డారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో కథనాలు వచ్చాయని దానిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసి ధ్వంసం చేయడం పిరికిపండ్ల చర్యని తెలిపారు. మీడియా హక్కులను కాలరాసి, భయభ్రాంతులకు గురి చేయాలనుకుంటే అది పొరపాటే అవుతుందని, దాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

### మహాన్యూస్ పై దాడిని
## తీవ్రంగా ఖండిస్తున్నాము.

**టీడబ్ల్యూజే ఎఫ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేష్.**



మహాన్యూస్ పై బిఅరెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని టీడబ్ల్యూజే ఎఫ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిజానిర్ధారణలను బయట పెట్టడానికి పోలీస్ వ్యవస్థ న్యాయ వ్యవస్థ ఉందని, వాటినన్నింటిని పక్కన పెట్టి చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేయడం సరైన విధానం కాదని అన్నారు. మీడియా వ్యవస్థలు అన్ని ఒక్క తాటిపైకి వచ్చినప్పుడే ఇలాంటి దాడులు జరగవని అన్నారు. ఇప్పటికైనా మీడియా వ్యవస్థలు, జర్నలిస్టులు ఏకమై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## మీడియాపై దాడి చాలా దారుణం..

**కాంగ్రెస్ పార్టీ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్**



తెలుగు వెలుగు, ప్రతినిధి

మీడియా వ్యవస్థ పై ఇలాంటి దాడులు దురదృష్టకరం. నిజాలను నిర్భయంగా రాసి వార్తా సంస్థలు, పాత్రికేయులకు తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉంది. ఈ దిశగా ప్రభుత్వం వ్యవస్థను కట్టుదిట్టం చేయాలి. సమాజంలో పాత్రికేయుల సేవలకు గుర్తింపు లేదు. కనీసం నిత్యం వార్తల ద్వారా ప్రజల్లో ఉండే వారికి తగిన గౌరవాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం కూడా స్పందించి మీడియా సంస్థలకు, పాత్రికేయులకు తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

# ఇందిరమ్మ ఇండ్లకు బిజెపి కేంద్ర ప్రభుత్వం వాటా ఎంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రజలకు చెప్పాలి..?

### బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్

తెలుగు వెలుగు, ప్రతినిధి

1705 కోట్ల రూపాయలను ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద బిజెపి కేంద్ర ప్రభుత్వం కేటాయింపు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తమ సొంత జాగాలో నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల రూపాయలను అందించనుంది అందులో బీజేపీ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 1.50 లక్షలను అందిస్తున్న విషయం ప్రజలకి కనీసం తెలపకపోవడం కేవలం ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మేమే ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నామని కేంద్ర వాటా ఇందులో ఏమాత్రం లేదని ప్రజలకు ప్రగల్భాలు పలుకుతున్నారు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే ఇండ్లు కేటాయించి ఇతరులను విస్మరించడం సరైనది కాదు కాబట్టి రానున్న లిస్టులలో తప్పనిసరిగా పార్టీలకతీతంగా నిజమైన అర్హులకు తమ సొంత జాగాలలో ఇల్లు కట్టుకోవడానికి తప్పకుండా అవకాశం కల్పించాలని ఈ ఇందిరమ్మ కమిటీలలో ఇతర రాజకీయ పార్టీలకు చెందిన వారిని కూడా పొందుపరచాలని నిష్పక్షపాతంగా వ్యవహారం జరగాలని, చాలామంది ప్రజలు 5 లక్షల రూపాయలు ముందే వస్తాయేమో అని కళ్ళకు ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్న పరిస్థితి కానీ గుంతలు తీసి, పిల్లర్లు కట్టి సంపు, బేస్మెంటు, భరంతి నింపిన తర్వాతే డబ్బులు అనేవి విడుదల అవుతాయనేసరికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సగానికి పైగా సాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇండ్ల పని మొదలు కానీ పరిస్థితి కాబట్టి తెలంగాణ ప్రభుత్వం వెంటనే చొరవచూపి ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే ఖర్చులు చాలా పెరిగిపోవడం వలన అదనంగా 2 లక్షల రూపాయలను అందించడం లేదా స్టీలు, సిమెంటు, ఇసుక, కంకర, ఇటుకలు మొదలగు వాటికి సబ్సిడీ ద్వారా వ్యత్యాసం కల్పించాల్సిన అవసరం ఎంతో ఉంది కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ యొక్క ఇందిరమ్మ ఇండ్లపై దృష్టి సారించి సాంక్షన్ అయ్యి ఇండ్ల నిర్మాణం మొదలుపెట్టని వారితో చర్చలు జరిపి సహకరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని మరియు అధికారులను కోరుచున్నాము.. %ఖా




## ప్రజల కోసం ఎల్లప్పుడూ సేవ చేయడానికి నా వంతు కృషి

### మాజీ చైర్ పర్సన్ సాతవిజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు



తెలుగు వెలుగు జూన్

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు పురపాలక సంఘం శంకర్పల్లి పరిధిలోగల గొల్లవాగు యందు పేరుకుపోయిన మట్టిని జెసిబి ద్వారా తొలగించి డీప్ క్లీనింగ్ చేయించడం జరిగింది. అదేవిధంగా వివిధ వార్డులలో గల మోరీల యందు మట్టిని మరియు వ్యర్థాలను తొలగించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ వర్షాకాలం కాబట్టి వర్షాలు భారీగా పడే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే మా వద్దకు తీసుకు రావలసిందిగా తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్ .కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ప్రకాష్ గుప్. సాతా ప్రవీణ్ కుమార్ మార్కెట్ వైస్ చైర్మన్ కాసెట్టి మోహన్ తా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## హైదరాబాద్ లోని అశోక్ హొటల్ లో మీడియా



తెలుగు వెలుగు, ప్రతినిధి

స్థానిక సంస్థలలో 42% శాతం రిజర్వేషన్ల అమలుపై 90 బీసీ కుల సంఘాలు 30 బీ సీ సంఘాల కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన జాతీయ బీసీ సేన సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ, బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సధర్ శ్రీనివాస్ యాదవ్బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్ నిర్వహించాలిజిల్లేడు చౌద్దరిగూడ బీ సీ సేన మండల అధ్యక్షులు జయ శ్రీకాంత్జాతీయ బీ సీ సేన సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అద్దేశాల మేరకు, జాతీయ బీ సీ సేన అధ్యక్షులు బర్క కృష్ణయ్య ఆధ్వర్యంలో కేవలం 45 రోజులలో కమిటీలు విజయవంతం చేససాము అని హైదరాబాద్ లోని అశోక్ హొటల్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన జయ శ్రీకాంత్,42% శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించినంత వరకు మా పోరాటం ఆగదు అని తెలిపారు, షాద్ నగర్ నియోజకవర్గంలో బీ సీ సేన ఒక ప్రభంజనం సృష్టిస్తుంది, గ్రామ గ్రామాన ప్రజలు బీ సీ సేనకి తండోప,తండోపాలుగా తరలి వస్తున్నారు, అతి కొద్ది రోజుల్లో బీ సీ సేన అనేది రాజకీయ పార్టీలకు,దడపుట్టే విధంగా తయారవుతుంది ప్రతి గ్రామంలో ఒక చాకలి ఐలమ్మలా మహిళలు తయారవుతన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గ బీ సీ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# మీడియా మీద గుండాయిజమా..



### ఫోర్త్ ఎస్టేట్ పై దాడి హేయమైన చర్య నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

తెలుగు వెలుగు, ప్రతినిధి

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేంధర్ గౌడ్తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ విషయంలో వార్త కథనాలు వెల్లడించారనే అక్కసుతో బిఆర్ఎస్ శ్రేణులు మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసి ధ్వంసం చేయడాన్నీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుంది. వార్త కథనాలపై అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామ్యంలో స్పందించి తీరు ఇది కాదని, తమపై వచ్చిన ఆరోపణలను మీడియా ముఖంగా ఖండించడం లేదంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి. కానీ మందబలం పోగేసుకొని ఫోర్త్ ఏస్టేట్ పై దాడికి పాల్పడడం ఏమైనా చర్య. ఏ రాజకీయ పార్టీ అయినా, ఎవరైనా సరే మీడియా మీద దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అని భావిస్తున్నాం. మహా న్యూస్ పై దాడికి పాల్పడ్డ నిందితులపై కఠిన చర్యలు తీసుకొని భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి.

## పదేళ్ల కాలంలో చేసిందే మళ్ళీ చేస్తున్నారు



తెలుగు వెలుగు, ప్రతినిధి

అధికారం కోల్పోయి జీర్ణించుచుకోలేక అడ్డగోలు దాడులుమహా న్యూస్ కార్యాలయంపై టిఆర్ఎస్ దాడి పిరికిపంద చర్య ఫరూఖ్ నగర్ మండలం బిసి సేన మహిళా ఉపాధ్యక్షురాలు స్రవంతిరాజ్పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు వ్యతిరేకంగా ప్రసారమాధ్యమాల్లో కథనాలు వెలువడినప్పుడు ఇదేవిధంగా దౌర్జన్యం చేశారని, అధికారం కోల్పోయిన తర్వాత కూడా మీడియా పై దాడి చేస్తూ అదే పంథా కొనసాగిస్తున్నారని బీసీ సేన మహిళా నాయకురాలు స్రవంతి, మండిపడ్డారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో కథనాలు వచ్చాయని దానిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసి ధ్వంసం చేయడం పిరికిపంద్ల చర్యని తెలిపారు. మీడియా హక్కులను కాలరాసి, భయభ్రాంతులకు గురి చేయాలనుకుంటే అది పొరపాటే అవుతుందని, దాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు

# నిర్ధవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

### ఆర్టీసీ డిపో సీఐకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

తెలుగు వెలుగు, ప్రతినిధి

కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,ప్రయాణికులు నిర్ధవెల్లి,శ్యామ్ రావు తండా నుంచి కాలినడకన లేమామిడి వచ్చి బస్సులకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. అలాగే షాద్ నగర్ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రతిరోజు ఉదయం సాయంత్రం కాలినడకన వెళుతున్నమని విద్యార్థులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం కావడంతో ఈ కష్టాలు మరింత ఎక్కువయ్యే పరిస్థితి నెలకొంది. శనివారం నిర్ధవెల్లి గ్రామ నాయకులు షాద్ నగర్ డిపో మేనేజర్ ను కలిసి తమ సమస్యను విన్నవించి అనంతరం సీఐ సుధాకర్ కి కలిసి వినతిపత్రం అందజేశారు. నిర్ధవెల్లి నుండి ఉదయం వేళలో 8-00 ని:లకు సాయంత్రం వేళల లో షాద్ నగర్ నుంచి 4-00గంలకు బస్సు సౌకర్యం కలిపించాలని డిపో సీఐను కోరడం జరిగింది. త్వరగా సమస్యను పరిష్కరించాలని లేని యెడల విద్యార్థులందరు షాద్ నగర్ బస్ డిపో ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. వినతి




పత్రం అందజేసిన వారిలో మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు అవ్వారి ఉమాపతి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎండి.ఆమేర్ , నాగరాజు , శ్రీశైలం, ఖాజాపాషా, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.. %ఖా


## రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్యని కలుసుకున్న మహిళా నాయకురాలు



తెలుగు వెలుగు, ప్రతినిధి

ఫరూఖ్ నగర్ మండల జాతీయ బీసీ సేన అధ్యక్షురాలు జక్కుల జలజ మండల మహిళా కమిటీలను పూర్తి చేసినందున రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్యని వారి ఇంటి వద్ద మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజని మరియు ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ ని అభినందించారు. త్వరలో ఉన్నత స్థాయి పదవులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.. కెపి

# పివి తెచ్చిన సంస్కరణలు దేశ ఆర్ధిక వ్యవస్థ పటిష్టం చేసాయి..



తెలుగు వెలుగు, ప్రతినిధి

మాజీ ప్రధాని,కాంగ్రెస్ పార్టీ రాజనీతుజ్ఞుడు స్వర్గీయ పీవీ నరసింహ రావు 104 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీవీ నర్సింహారావు గారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ

### తొలి తెలుగు ప్రధానిగా పివి నరసింహారావుకు ప్రత్యేక స్థానం - పీవీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్‌ల

నాయకులు,ప్రతినిధులతో కలిసి నివాళులు అర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పీవీ ఆలోచనలు, ఆయన ఆర్థిక-పార్టీ-భారత రాజకీయ రంగాల్లో ప్రవేశపెట్టిన సంస్కరణలు మన దేశాన్ని అభివృద్ధి మార్గంపైకి తీసుకెళ్లాయి. ఒక తెలుగువాడిగా దక్షిణ భారతదేశం నుంచి వచ్చిన తొలి ప్రధామంత్రి గానే తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఇవి భారత ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ వేదికలో నిలిచేలా గ్లోబల్-ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, మురళీమోహన్ (అప్పి)జ్కుమద్ ఖాన్,,అందే మోహన్ ముదిరాజ్, కొప్పునూరి ప్రవణ్, బచ్చలి నరేష్ రాజు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.. %ఖా

## మీడియా వ్యవస్థపై అన్యాయమైన దాడులు అవసరమా

తెలుగు వెలుగు, ప్రతినిధి




ఫరూక్ నగర్ మండలం బిసి మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ తెలంగాణ పోరాటంలో అన్నీతామై ముందుకు నడిచి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన పాత్రికేయ వ్యవస్థపై బీఆర్ఎస్ దాడి అమానుషం. దీనికి పార్టీ అధినేత కేసిఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ లు కచ్చితంగా బాధ్యత వహించాలి. పత్రికలే లేకపోతే తెలంగాణ ఉద్యమం ముందుకు నడిచేదే కాదు. మీడియా సంస్థలు, పాత్రికేయులు కూడా తెలంగాణ ఉద్యమంలో భాగమే. అలాంటి వారిపై ఇలా దాడులకు పూనుకోవడం అత్యంత దారుణమైన చర్య. దీనిని ప్రభుత్వం వదిలిపెట్టకూడదు. కచ్చితంగా శిక్షించి తీరాల్సిందే.

# డి రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో యాదవుల ఆత్మగౌరవ సభ

తెలుగు వెలుగు, ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని యాదవ కుల సంఘాలు నాయకులు సభ్యులు హాజరు కావాలని పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డి రాజారాం యాదవ్ గారి అధ్యక్షతన సోమవారం జూన్ 30వ తేదీన ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న యాదవుల ఆత్మగౌరవ సభ కు రాష్ట్రవ్యాప్తంగా యాదవ కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ప్రధానంగా యాదవులకు మంత్రివర్గంలో వెంటనే స్థానం కల్పించాలి యాదవుల జన దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలి రెండో దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలి యాదవ కార్పొరేషన్ కు పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలి స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగ రంగాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో చారీ చేయాలని అన్నారు. పై డిమాండ్లను సాధించుకోవాలంటే మనమందరం కలిసికట్టుగా పోరాడాలని ఇందుకు అందరూ ఇంద్ర పార్కు ధర్నా చౌక్ లో నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని అన్నారు.



# బాలానగర్ ప్రాంత పేద ప్రజల పట్ల ఎమ్మెల్యే చిన్నచూపు...

**కెపిహెచ్బి కాలనీ మినహా బాలనగర్ ప్రజల గోడు నీకు పట్టదా...**


**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి.**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

బాలానగర్ ప్రాంత పేద ప్రజల పట్ల కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చిన్న చూపు చూస్తూ ఏమాత్రం పట్టించుకోకుండా తాను నివసించే కూకట్పల్లి ప్రాంతం వైపు అధికంగా శ్రద్ధ చూపిస్తున్నాడని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని గత సంవత్సరం నుండి నిధులు వేచించి 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కాకుండా, స్థలం స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే చేసిన కృషి, బాలానగర్ లో 100 పడకల ఆసుపత్రి కట్టిస్తా అని చెప్పిన మాటపై ఎందుకు అంతగా శ్రద్ధ చూపించలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టిస్తానని అనేక ఎన్నికల బహిరంగ సభల్లో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. బాలానగర్ ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఆసుపత్రిపై ప్రత్యేకమైన కృషి ఎందుకు చేయలేదని, సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నాడు. తాను చెప్పేది అబద్ధం అయితే, బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వం ఆసుపత్రి నిర్మిస్తా అని అనలేదని ఎమ్మెల్యే తన సొంత నిధులతో నిర్మించిన సీతారాముల వారి దేవాలయంపై ఒట్టు వేసి చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆడుతున్న డ్రామాలను దయచేసి గమనించాలని కోరారు. బాలానగర్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించినట్లయితే స్థానిక పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే వేలాది మంది కార్మిక కుటుంబాలు వైద్యంకు నోచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలానగర్ ప్రాంత అక్కర లేదని కూకట్పల్లి లో ప్రభుత్వ ఆసుపత్రిని కట్టించడం ఎంత విడ్డూరంగా ఉందో బాలానగర్ ప్రాంత ప్రజలు దయచేసి గమనించాలని అన్నారు. కూకట్పల్లికి అంత శ్రద్ధ వహించినప్పుడు, బాలానగర్ కు ఎందుకు అంత శ్రద్ధ తీసుకోలేదు, అంటే ఎమ్మెల్యేకు బాలానగర్ ప్రాంత ప్రజలు కూడా ఓట్లు వేసి గెలిపించలేదా అని యుగంధర్ రెడ్డి ప్రశ్నించా



## విద్యార్థినికి ఐటిడిఎ రిలీఫ్ ఫండ్ అందజేసిన పిఓ



తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

గిరిజన సంక్షేమ శాఖ అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్న వజ్జ రోజా పది ఫలితాల్లో పాఠశాలల్లో రెండవ ర్యాంకు సాధించి పాఠశాలకు మంచి పేరు వచ్చేలా చేసినందుకు ఆమెను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శనివారం తన ఛాంబర్ లో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల అంకంపాలెంలో గత సంవత్సరం 10వ తరగతి పూర్తిచేసిన వజ్జ రోజా 10వ తరగతి ఫలితాలలో 9 వ గ్రేడ్ లో ఉత్తీర్ణురాల్కె, పాఠశాల స్థాయిలో 2వ ర్యాంకు సాధించి తోటి విద్యార్థినిలకు ఆదర్శంగా నిలిచిందని, ప్రభుత్వ కార్పోరేట్ కళాశాల ఖమ్మంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివి బైపీసీలో 440 మార్కులకు గాను 424 సాధించడం జరిగిందని, ఆమె కోరిక డాక్టర్ కోర్స్ చదివి డాక్టర్ అయిన తర్వాత మారుమూల గిరిజన గ్రామాలలో పేద గిరిజన కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు చేయాలనే కుతూహలంతో ఇప్పటి నుండే నీట్ శిక్షణ తీసుకుంటుందని అందుకు ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా స్వేచ్ఛపై దాడి దారుణం


తెలుగు వెలుగు ప్రతినిది

జిల్లేడు చౌదరిగుడా బీసీ సేన మండల మహిళ అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ మహా టీవీ ఛానల్ కార్యాలయం పై జరిపిన దాడి సిగ్గుచేటు ఇవి రాజకీయ పార్టీల గుండా గిరి సంస్థ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలపై సమాజంలో జరుగుతున్న వ్యవహారాలపై కథనాలు ప్రజలకు తెలిసేలా చేసే ముఖ్యమైన వ్యవస్థలు.. వీటిపై రాజకీయ పార్టీలు వాటి స్వలాభం కోసం వారూ వాడుకునే వ్యవస్థలు అని అనుకోవడం మహా దారుణం ఎందుకంటే వాళ్ళ ఎదుగుదలకి అవసరమైన మీడియాను వాటి విలువలను మరిచి వారిపై వ్యతిరేకంగా వార్తలు వచ్చినప్పుడు అలాంటి వ్యవస్థలపై దాడులు చేయటం అమానుషం.. అధికారంలో ఉన్నప్పుడు వారి అవసరాలకు వాడుకుని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారిపై దాడులు చేయటం పత్రిక స్వేచ్ఛను హరించడం మహా దారుణం ఇది ప్రజాస్వామ్య దేశం




ఇక్కడ ఎవరి స్వాతంత్రాన్ని హరించే హక్కు లేదు. దయచేసి మహా టీవీ ఛానల్ కార్యాలయం పై జరిగిన దాడిలో బాధ్యులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం..

**మహా న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండించిన షాద్ నగర్ బిసి సేన అసెంబ్లీ ఉపాధ్యక్షులు గడ్డమీద రమేష్ ముదిరాజ్**



తెలుగు వెలుగు ప్రతినిధి

తెలుగు న్యూస్ ఛానల్ మహా న్యూస్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు దాడి చేశారు.. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీదకి తెగబడి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగులగొట్టారు. కర్రలతో ఆఫీస్ లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. ఇది ప్రజాస్వామ్యము లేక రౌడీయిజమా అని షాద్ నగర్ బిసి సేన అసెంబ్లీ ఉపాధ్యక్షులు గడ్డమీద రమేష్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలి. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కథనాలు, ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను.' అని షాద్ నగర్ బిసి సేన అసెంబ్లీ ఉపాధ్యక్షులు గడ్డమీద రమేష్ ముదిరాజ్ అన్నారు.. %ఖా

## తిరుమలలో ఆకట్టుకున్న హైదర్ నగర్ చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన...



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో హైదరాబాద్ చిన్నారుల కూచిపూడి నృత్యం పలువురుని ఆకట్టుకుంది. తిరుపతిలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ ఆస్థాన మండపంలో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ నృత్య ప్రదర్శనలో నగరంలోని హైదర్ నగర్ రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో చిన్నారులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి, భావనలతో పాటు పలువురు చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరింపజేసింది. ఈ సందర్భంగా రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన మాట్లాడుతూ రుహని కూచిపూడి అకాడమీలో కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకున్న చిన్నారులు తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో అకాడమీ చిన్నారులు అద్భుతమైన ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. ఈ ప్రదర్శనలో చిన్నారుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడిని ఖండించిన**

# షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువనేత జాంగారిరవి



తెలుగు వెలుగు ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా సంస్థ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై హైదరాబాదులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల యొక్క మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. హైదరాబాదులోని మహా ఛానల్ కార్యాలయం పై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించడం అత్యంత దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు చోటు లేదు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు. ఈరోజు జరిగింది కేవలం ఒక మీడియా సంస్థపై దాడి కాదు, ఇది వ్యక్తిపరిచే హక్కుపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు కథనాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేసే విధానం ఒకటి ఉంటుంది. ఇందుకు భిన్నంగా బీఆర్ఎస్ కార్యకర్తలు దాడులకు పాల్పడటం సమంజసం కాదన్నారు. మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడులకు పాల్పడి ఆస్తిని ధ్వంసం చేయడం అత్యంత నీచమైన చర్య. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు అసలు స్థానం లేదు. "ఒక స్వరం కొద్ది క్షణాల పాటు నిశ్శబ్దమవచ్చు, కానీ అది మోసే నిజాన్ని ఎప్పటికీ ఆపలేరు." మీడియా అనేది ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం. బెదిరింపులు, హింసలతో మౌనం కల్పించాలనే ఆలోచన సరైనది కాదు. ప్రజలు కూడా ఇలాంటి చర్యలను అస్సలు అంగీకరించరు. ఈ దాడికి కారకులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జాంగారి రవి డిమాండ్ చేశారు.. %ఖా

## ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో న్యాయ సదస్సు




తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి

జడ్పిహెచ్ఎస్ ఎల్లమ్మ బండ ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని న్యాయవాది వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ప్రియాంక విచ్చేసి మాదకద్రవ్యాల నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు లో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నటరాజ్ , అనిల్ వైద్య, శ్రీదేవి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రాధా పద్మజ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ఎస్సై అప్పారావు తదితర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీడియా రంగ స్వేచ్ఛను ఆరించిన గత పాలకులు

**ఫోర్త్ ఎస్టేట్ పై దాడి హేయమైన చర్య నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**



తెలుగు వెలుగు ప్రతినిధి

టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చెక్కల శ్రీశైలంతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ విషయంలో వార్తలు ప్రచురిస్తున్నారని అక్కసుతోనే బిఆర్ఎస్ శ్రేణులు మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసి విధ్వంసం సృష్టించడాన్ని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం, ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, కార్యదర్శి దన్నారం రమేష్ లు తీవ్రంగా ఖండించారు. ప్రచురించే వార్త కథనాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామ్యంలో స్పందించి తీరు ఇది కాదని, తమపై వచ్చిన ఆరోపణలను మీడియా ముఖంగా ఖండించడం లేదంటే న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి ఉంటుంది.. కానీ మందబలం, డబ్బు బలం ను పోగేసుకొని ఫోర్త్ ఏస్టేట్ పై దాడికి పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి మీడియా స్వేచ్ఛను పూర్తిగా భరించి వేశారని, ఇప్పుడు ఉన్న వార్తలను ప్రచురిస్తుంటే గుండాయిజం చేయడమే కాకుండా దాడులు చేయడం అత్యంత హేనీయమని వారు విమర్శించారు.

## పి జనార్దన్ రెడ్డి పేరును గచ్చిబౌలి ఫ్లై ఓవర్ కు పెట్టడం అభినందనీయం...శేరిసతీష్ రెడ్డి..



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తూనే పేదల నాయకునిగా పేరు తెచ్చుకున్న సీఎల్పీ మాజీ నేత పి జనార్దన్ రెడ్డి పేరును కొండాపూర్ గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు నామకరణం చేయడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. పీజేఆర్ పేరున ఫ్లైఓవర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూపేదల నాయకునిగా ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమస్యలపై గళం విప్పిన నేత పీజేఆర్ అని కొనియాడారు. రాజకీయ గురువు ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర నేతగా నేతగా పిజెఆర్ ఎదిగారని కొనియాడారు.ఆయన సేవలకు గుర్తింపుగా గచ్చిబౌలిలోని ఓ ఆర్ ఆర్ ఫ్లైఓవర్కు "పీ.జె.ఆర్ ఫ్లైఓవర్" గా నామకరణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# హైడ్రాతో రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదిలైంది.

**ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్మించాలి.**
**భూభారతిలో మార్పులు తేవాలి.**
**ఎల్ ఆర్ ఎస్ నిబంధనలను సవరించాలి.**
**రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.**



(సూర్యాపేట టౌన్, జూన్ 28)

ల ప్రభుత్వం తీసుకున్న హైడ్రా నిర్ణయంతోనే రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదేలయ్యింది. అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శని వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన కార్యాలయం నుండి విలేకరులతో మాట్లాడారు. హైడ్రా వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాన్య మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొనే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతిలో కూడా స్వల్ప మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు కేసులో ఉన్న భూముల విషయంలో అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని కోర్టు పరిధిలో ఉన్న వివాదాల భూములకు పాస్ పుస్తకాలు జారీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటే కోర్టు ధిక్కరణ కింద అధికారులకు ఇబ్బందులు తప్పవని తెలిపారు. ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ గడువు పెంచి నాలా కన్వర్షన్ మీద ఎకరంలోపు భూములకు రిజిస్ట్రేషన్లు చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ%శీ% తీసుకున్న హైడ్రా నిర్ణయంతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని,రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడ్డ ఎంతోమంది జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయని వాపోయారు. ఎఫ్ టి ఎల్ పరిధిని 200 మీటర్లు కాకుండా కేవలం 30 మీటర్ల వరకే తగ్గించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ ఆర్ ఎస్ కొరకు మీసేవ ద్వారా ఇండ్ల ఫ్లాట్లకు 10000 రూపాయలు కట్టించుకున్న ప్రభుత్వం ఇంతవరకు దాని రెగ్యులరైజేషన్ అమలు చేయలేదు అన్నారు. దాన్ని పెండింగ్ లేకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 142 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కొన్ని మాత్రమే పక్కా భవనాలు ఉన్నాయని లేనిచోట ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించి రిజిస్ట్రేషన్ కార్యాలయం పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు సిబ్బందిని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, రాపర్తి జానయ్య, పట్టేటి కిరణ్, సారగండ్ల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## డెంకాడ లో బూత్ లెవెల్ సమావేశం



డెంకాడ : డెంకాడ మండల రెవెన్యూ కార్యా లయంలో శనివారం బూత్ లెవెల్ సమావేశం జరిగింది. ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు మండల రెవెన్యూ అధికారి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మూడు పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. జనసేన పార్టీ నుండి ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, మండల కోఆర్డినేటర్ పైల శంకర్, వైఎస్ ఆర్ సిపి పార్టీ నుంచి పినతాడివాడ సర్పంచ్ లంక లక్ష్మణరావు, డిఆర్ పాలెం కోరాడ కనకరాజు, టీడీపీ నుంచి కొయ్యనేని రమణ పాల్గొన్నారు. ఇది ఎన్నికల నిర్వహణలో పారదర్శకత మరియు సమన్వయాన్ని బలోపేతం చేసే కీలక సమావేశంగా నిలిచింది.

## శుభలయ ఆర్ఆర్ కాలనీలో మామిడి




హిరమండలం : శుభోదయం ఆర్ఆర్ కాలనీలో రాష్ట్ర తూర్పు కాపు మాజీ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మామిడి శ్రీకాంత్ శనివారం పలువురు వైఎస్ఆర్సిపి అభిమానులను కార్యకర్తలను కలిశారు. పలువురు మహిళలు ఆయనకు నుదుటున తిలకం దిద్ది హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాలనీలోని కొన్ని వీధులలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే ఆయన ఆ సంబంధిత అధికారులకు నిర్వాసితులు చెప్పిన సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఇప్పుడు ప్రజల మధ్య ఉంటానని ఏ సమస్య వచ్చినా తను నేరుగా కలిసిన లేదా ఫోన్ చేసిన పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. మనమంతా ఐక్యతతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి మళ్లీ అధికారంలో తెచ్చేందుకు పనిచేద్దాం అన్నారు. అనంతరం పలువురు వైయస్సార్ అభిమానులు ఆయన పరామర్శించారు. ఈయనతో పాటు గొర్లె మోహన్ రావు గొర్లె తిరుపతిరావు అల్లు శంకరరావు, తామడ శ్రీనివాసరావు, సనత్ కుమార్, గొల్లంగి మోహన్ రావు ఆనందరావు, ఎల్.ఎన్ పెట జడ్పిటిసి త్రినాధరావు, సోమేశ్ కనకరాజు, వెంకటరమణ లతోపాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

గరివిడి :

గరివిడి మండలం శివరాం గ్రామం లో మిత్ర సేవా సంఘ అద్వర్యంలో బుక్స్ పలక మరియు మెటీరియల్స్ అందించటం జరిగింది. ఎంపీపీ స్కూల్ మరియు రాజీవ్ కొలనీ లో వున్న స్కూల్ లో మొదటగా అక్షరాభాష్యం పూర్తైన తర్వాత 20 మందికి స్టడీ మెటీరియల్స్ ను ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మిత్ర సేవా సంఘ అధ్యక్షులు అయిన రామకృష్ణ గవిడి మరియు సభ్యులు తాడేల శ్రీను , అలమండ రమేష్, తాడేల కృష్ణ, తేజ మరియు అంగన్ వాడి కార్యకర్తలు భానుమతి, కళ్యాణి మొదలగు వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిత్ర సేవా సంఘ అధ్యక్షులు రామకృష్ణ గవిడి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయిన పిల్లలకు అభినందనలు తెలియజేశారు. వారి భవిష్యత్తులో మంచి ఉన్నతమైన శిఖరాలను అందుకోవాలని ఆశిస్తూ మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయ బృందాన్ని అర్థిస్తూ పిల్లల తల్లిదండ్రులు కూడా వారి వారి పిల్లలను సరైన మార్గంలో ఉండేటట్టు చూసుకోవాలని కోరటం జరిగింది.

## భారత రత్న పీవీ చరిత్ర ను పాఠ్యాంశంగా చేర్చాలి : ఎమ్మెల్యే కొణతాల



విశాఖపట్నం : భారత రత్న, దివంగత పూర్వ ప్రధాని పీవీ నరసింహారావు జీవిత చరిత్ర ను పాఠ్యాంశం గా చేర్చాలని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అభిప్రాయ పడ్డారు. పీవీ 104 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖ లోని పౌర గ్రంథాలయంలో జరిగిన పీవీ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ సభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, విదేశాల మేధావులు, సాహితీకారులు, ప్రజలచే కొనియాడబడిన అపర చాణుక్యులు, రాజనీతిజ్ఞుడు పీవీ అన్నారు. ఆంధ్రా విశ్వ కళాపరిషత్ తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు కోలవెన్ను మలయవాసిని సభ కు అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ తెలుగు వారంతా పీవీ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 16 భాషల్లో ప్రవీణులు, తత్వవేత్త, రాజ నీతి దురంధరులు, సాహితీ వేత్త, ఆర్థిక నిపుణులు, చాణుక్యులు ఇలా ఇన్ని లక్షణాలు కల్గిన వ్యక్తులు ప్రపంచంలోనే ఉండరన్నారు. గ్రంథకర్త భాగవతుల శంకర్ నీలు మాట్లాడుతూ పీవీ ప్రధానిగా పదవీ విరమణ అనంతరం కాంగ్రెస్ పార్టీ చేసిన ఘోర అవమానాలు కలిచి వేసి, పీవీ అసలు గొప్పతనాన్ని తెలుగు వారికి అయినా తెలియ చేయడం కోసం తెలుగులో ఆయన జీవిత చరిత్ర వ్రాయడం జరిగిందన్నారు. ఈ పుస్తకం ఎంతో ఇష్టంగా వ్రాయడం జరిగిందన్నారు. అది పీవీ కుమార్తె గతంలో విడుదల చేశారన్నారు. విశాఖ లో ఈ రోజు ఆ గ్రంథం ఆంగ్లం అనువాదం విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ జీవిత చరిత్ర ఆంగ్లంలో వ్రాసిన డా" కే సత్యనారాయణ మూర్తి తన అనుభవాలను సభలో పంచుకున్నారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం పూర్వ వీసీ డా" బాల మోహన్ దాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలి అనే సంకల్పంతో కేంద్రంలో మానవ వనరుల శాఖ ను ఏర్పాటు చేయించింది పీవీ యే అన్నారు. ఆ శాఖకు ఆయనే తొలి క్యాబినెట్ మంత్రిగా కూడా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ అధికారి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ భారత దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో మైనారిటీ ప్రభుత్వాన్ని ఎంతో సమర్ధవంతంగా పూర్తి కాలం నడిపించడమే కాక, ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ ప్రతినిధులు శాయిరామ్ సివిఎస్, వడ్డాది ఉదయ్ కుమార్, వి జగన్మోహన్, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...



**ఆనందపురం :**

విద్యారంగ బలోపేతమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆనందపురంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనానికి శనివారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విద్యాశాఖ మంత్రిత్వ కాలమైన 2014%-%19 మధ్యలో కేంద్రం నుంచి పీఎం ఉషా పథకం కింద రూ.4.5 కోట్లు మంజూరు చేయించానని గుర్తు చేశారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిర్మాణం విషయంలో ఎలాంటి పురోగతీ జరగలేదన్నారు.కాలేజీ భవనాన్ని ఏడాదిలోగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనందపురం ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా కలసికట్టుగా వ్యవహరిస్తే కాలేజీని రాష్ట్రంలోనే అగ్రస్థానానికి తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైతే పరిశ్రమల సి.ఎస్.ఆర్. నిధులు, దాతల సహాయంతో నిధులు సమకూర్చుతానని హామీ ఇచ్చారు. తాజాగా విద్యాశాఖను చేపట్టిన నారా లోకేష్ తీసుకుంటున్న విద్యా సంస్కరణలను మేధావులు కూడా మెచ్చుకుంటున్నారని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యా క్యాలెండర్ను ముందుగానే ప్రకటించడం, టీచింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి మెగా డీఎస్సీ ద్వారా 16,437 ఉద్యోగాల భర్తీ చేపట్టడం వంటి చర్యలను వివరించారు. యోగాంధ్ర గిన్నీస్ రికార్డు విశాఖను గ్లోబల్ గుర్తింపుకు నడిపించిందని, త్వరలో యోగాను ఒక ప్రత్యేక సబ్జెక్టుగా విద్యా పాఠ్యాంశాల్లో ప్రవేశపెట్టే యోచనలో ఉన్నామన్నారు. కాలేజీ భవన నిర్మాణానికి భూమి సమస్య ఉందని తెలిసిన వెంటనే, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గంటా జిల్లా కలెక్టర్తో చర్చించి రెండు నెలల్లోనే 5 ఎకరాల స్థలాన్ని మంజూరు చేయించారని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీవాణి తెలిపారు. ఇక, గంటా నారాయణమ్మ పేరిట లైబ్రరీ భవనాన్ని నిర్మించనున్నట్టు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, ఎంపీపీ మజ్జి శారద, మీసాల సత్యనారాయణ, గాడు వెంకటప్పడు, బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, గంటా నూకరాజు, బమ్మిడి ఉమ, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, కొట్యాడ రెడ్డి బాబు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-ఓటింగ్'.. తొలిసారిగా 'మొబైల్ యాప్' ద్వారా ఓటు

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దీపక్ ప్రసాద్ వెల్లడించారు. ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే రానున్న రోజుల్లో ప్రజాస్వామ్య ప్రక్రియలో మరో కీలక మైలురాయిగా నిలువనుంది.ఏమిటీ యాప్..? ఈ-ఓటింగ్లో పాల్గొనాలనుకునే వారికోసం యాప్ను బిహార్ ఎన్నికల సంఘం రూపొందించింది ఓటర్ ఐడీ, ఫోన్ నంబర్ సాయంతో ముందుగా ఇందులో రిజిస్టర్ చేసుకోవాలి పోలింగ్ రోజున నిర్దేశించిన సమయంలో ఎప్పుడైనా ఈ యాప్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. సీ-డాక్ అభివృద్ధి చేసిన ఈ యాప్ ప్రస్తుతం యాండ్రాయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉంది ఒక మొబైల్ ఫోన్ నుంచి గరిష్ఠంగా ఇద్దరు నమోదిత ఈ-ఓటర్లు మాత్రమే ఓటు వేసే వీలుంటుంది ప్రతి ఓటు కూడా సంబంధిత ఓటరు గుర్తింపు కార్డు వివరాలతో నిర్ధరణ చేసుకున్న తర్వాతే రికార్డు అవుతుంది.పకడ్బందీ భద్రత.. బ్లాక్చైన్ టెక్నాలజీ సాయంతో దీన్ని రూపొందించారు. అత్యంత సురక్షిత పద్ధతిలో ఓట్లను రికార్డు చేయడంతోపాటు స్టోర్ చేసే వీలుంది. ఫేస్ రికగ్నిషన్, మ్యాచింగ్.. దీని సాయంతో లాగిన్, ఓటింగ్ సమయంలో ఓటర్లను ధ్రువీకరించుకునేలా దీన్ని అభివృద్ధి చేశారు డిజిటల్ స్కానింగ్-ఓసీఆర్ (ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్).. ఓట్లను కచ్చితంగా లెక్కించడంలో సాయపడుతుంది ఆడిట్ ట్రయల్స్.. ఈవీఎంలలో వీవీప్యాట్ (ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్) మాదిరిగానే ఓట్లను సరిపోల్చే వీలుంటుంది.50వేల మంది ఈ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా దీన్ని రూపొందించామని, అయితే, ప్రస్తుతం వెయ్యి మంది నమోదు చేసుకున్నట్లు బిహార్ ఎన్నికల అధికారులు వెల్లడించార్ను

## కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి వివేకానంద నగర్ నుండి తరలిన పార్టీ శ్రేణులు...



తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి

శేర్లింగంపల్లి ఎమ్మెల్యే , పి ఎస్ సి చైర్మన్ అరికెపూడి గాంధీ సమక్షంలో ఎమ్మెల్యే నివాసం నుంచి ర్యాలీగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనంపల్లి పురంధర్ రెడ్డి సంజీవరెడ్డి లు ఎమ్మెల్యే గాంధీ సూచన మేరకు కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ గౌడ్ హరినాథ్, రామ్ చందర్, ఇబ్రహీం, లింగం, చందు, జి ప్రసాద్, శ్రీధర్, పవన్, నరసింహారావు, రమేష్, అశోక్, మహిళ నాయకురాలు సరూప తదితరులు బయలుదేరారు.

## కొత్తూరు రహదారి బ్రిడ్జి వద్ద ప్లకార్డులతో నిరసన ప్రదర్శన



అనకాపల్లి : స్థానిక సిద్దార్ధ సోషల్ సర్వీస్%ు% కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పట్టణం పరిసర ప్రాంతాల్లో రహదారి మార్గాలలో ఈ మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోగొట్టు కోవడం, క్షతగాత్రులవ్వడము అలాగే అనకాపల్లి పట్టణములో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తముగా ఉండటం, సరియైన నియంత్రణ లేకపోవడముతో రోడ్డు ప్రమాదములు జరగటమే గాక ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు పడటం వంటి సమస్యలను పరిష్కరించాలని సిద్దార్ధ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు బల్లా నాగభూషణము తమ సంస్థ సభ్యులతో కలిసి కొత్తూరు రహదారి బ్రిడ్జి వద్ద ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించి, అనంతరం పోలీస్ డి.ఎస్.పి కార్యాలయంలో పోలీసు డి.ఎస్.పి కె శ్రావణి కి సంస్థ అధ్యక్షులు బల్లా నాగభూషణము తమ సంస్థ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బల్లా నాగభూషణము మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాగా ఏర్పడి 12 సంవత్సరాలు అయిననూ అలాగే జిల్లాగా ఏర్పడి 5 సంవత్సరాలు.అయినా గాని జిల్లాలో జనాభా పెరుగుదల, వాహనాల రద్దీ , ట్రాఫిక్ నియంత్రణ చర్యలు లేక పోవడం, సిగ్నల్స్ వ్యవస్థలు ముఖ్య మైన కూడళ్లలో లేక పోవడం, జివిఎంసి అధికారుల నిర్లిప్తత , ఆర్.టి.ఓ అధికారుల భద్రతా వైఫల్యాల వలన ఇటువంటి రోడ్డు ప్రమాదం లు నిత్యకృత్యమై ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది అని ఇప్పటికైనా ప్రజల భద్రత, రక్షణల కొరకు తక్షణమే తగు చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, లపై పోలీసు శాఖ, ఆర్.టి ఓ.శాఖ జిల్లా పోలీసు ఎస్.పి తుహిన్ సిన్హా, జిల్లా కలెక్టర్ కె.విజయ క్రిష్ణన్ జిల్లా అసుర్.టి.ఓ.అధికారి మనోహర్ స్పందించి ఈ విషయములపై తక్షణ చర్యలు తీసుకోవాలని బల్లా నాగభూషణము విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రాణం చాలా విలువైనది..దానిని కాపాడవలసిన బాధ్యత తో అందరూ తమ విధులను నిర్వర్తించాని తెలియజేశారు. ఈ సందర్భంగాడి.ఎస్.పి కె.శ్రావణి ఈ విషయములపై తమవంతు బాధ్యతలు తీసుకొని తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారనిబల్లా నాగభూషణము తెలియ జేశారు.

# సంఘ సంస్కర్త పీవీ

**పీవీ ఘాట్ వద్ద ఘన నివాళులర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్,సిటీ : భారతరత్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సమసమాజ స్థాపనకు పునాదులు వేసిన గొప్ప సంఘ సంస్కర్త అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. పీవీ జయంతి సందర్భంగా శనివారం నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్ వద్ద ఆయన ఘన నివాళులు అర్పించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ, పీవీ చూపిన మార్గంలోనే తమ ప్రజా ప్రభుత్వం పయనిస్తుందని స్పష్టం చేశారుపీవీ రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానిగా దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మన తెలంగాణ గడ్డపై జన్మించినందుకు మనకెంతో గర్వకారణమని డిప్యూటీ సీఎం అన్నారు. దేశానికి మొట్టమొదటి మానవ వనరుల శాఖ మంత్రిగా.. అందరికీ ఒకే రకమైన విద్య అందాలన్న ఆశయంతో నూతన విద్యా విధానానికి పీవీ పునాదులు వేశారని గుర్తుచేశారు. తీవ్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో ఉన్న దేశాన్ని ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని గాడిలో పెట్టారని భట్టి తెలిపారుతాకట్టులో ఉన్న మన దేశ బంగారాన్ని విడిపించి, ఆర్థిక సంస్కరణలతో ప్రపంచ పటంలో భారతదేశాన్ని ఒక బలమైన శక్తిగా నిలబెట్టిన ఘనత పీవీదే అని ఆయన ప్రశంసించారు. ప్రధాని ఇందిరాగాంధీ తెచ్చిన భూ సంస్కరణలను ముఖ్యమంత్రిగా పీవీ నరసింహారావు పటిష్టంగా అమలు చేసి, కాంగ్రెస్ హయాంలో 24 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని భట్టి గుర్తుచేశారుకానీ గత పదేళ్ల పాలకులు 'ధరణి' పేరుతో పేదలను ఇబ్బందులకు గురిచేసి, వారి భూములను అన్యాక్రాంతం చేశారని విమర్శించారు. నాడు కాంగ్రెస్ పంచిన భూ ములను తిరిగి పేదలకే దక్కేలా, వారి అస్తిత్వాన్ని, హక్కులను కాపాడేందుకే తమ ప్ర భుత్వం 'భూ భారతి' చట్టాన్ని తీసుకువచ్చిం ది. పీవీ నరసింహారావు చూపిన మార్గాన్ని తమ ప్రజా ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారునిరాడంబర జీమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యా రంగం బలోపేతానికి పీవీ ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన హయాంలోనే నవోదయ విద్యాలయాలు ఏర్పాటై లక్షలాది మంది గ్రామీణ విద్యార్థులకు నాణ్య మైన విద్య అందిందని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడు తూ.. పీవీ నరసింహారావు ఆలోచనా ఫలితమైన నవోదయ పాఠశాలల ఈ రోజు దేశ విద్యా రంగంలో ఎంతగానో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారురాజీవ్‌గాంధీ ఆశయాలతో పీవీ తన హయాంలో తీసుకున్న గొప్ప నిర్ణయాలు తమ గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ విధానాలు ఎంతగానో ప్రభావం చూపాయని, ఈ రోజు దేశంలో ప్రైవేటు పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడానికి వారి ఇరువురే కారణమన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు పీవీ చేపట్టిన సంస్కరణలే పునాది అని చెప్పారుఆయన గుర్తుగా శంషాబాద్ విమానాశ్రయానికి నిర్మించిన ఫ్లై ఓవర్‌కు 'పీవీ ఎక్స్‌ప్రెస్ వే' అని పేరు పెట్టుకున్నామని అని గుర్తుచేశారు. పీవీ ఘాట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకుడు ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్, పీవీ కుమారుడు ప్రభాకర్‌రావు, ఎన్‌వీ సుభాష్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.మాజీ ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాహైదరాబాద్: బహు భాషా కోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నర్సింహారావు దేశానికి ఎనలేని సేవలు అందించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. పీవీ జయంతి సందర్భంగా శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆ మహనీయుని చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పీవీ సేవలను ఆయన గుర్తుచేసుకున్నారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారుపీవీ స్వగ్రామం వంగరలో ఘనంగా జయంతి వేడుకలుభీమదేవరపల్లి,మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు స్వగ్రామం వంగరలో పీవీ ప్రభాకర్‌రావు సౌజన్యంతో పీవీ మ్యూజియం ప్రాంగణంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పీవీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు. పీవీ సోదరుడి కుమారుడు పీవీ మదన్‌మోహన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పీవీ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను వంగరలోనూ రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేలా ఉత్తర్వులివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారుపీవీ ఒక ప్రయోగశాల లాంటివారని కొనియాడారు. రైతాంగం కేవలం వ్యవసాయాధారిత పంటలపై ఆధారపడొద్దని, ఇతర పంటలపై ఆసక్తి చూపే విధంగా వంగరలో పాడిపరిశ్రమ, చెరకు, పత్తి, కోళ్ల పరిశ్రమ తానే చేపట్టి ఉన్నతంగా నిలిచారని పేర్కొన్నారు. భీమదేవరపల్లి ఎమ్మార్వో రాజేశ్ మాట్లాడుతూ.. ప్రధానిగా పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల వల్ల భారత్, ప్రపంచదేశాల్లో సుస్థిర స్థానాన్ని పొందగలిగిందని కొనియాడారు. ప్రభుత్వాలు ఆయన చూపినబాటను అనుసరిస్తూ ముందుకు సాగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. సాఫ్ట్‌వేర్ రంగం పీవీ చూపిన చొరవేనన్నారు భూసంస్కరణలను ప్రవేశపెట్టిన మహనీయుడు కేంద్ర మంత్రి బండి సంజయ్హైదరాబాద్, జూన్ తెలుగు తేజం, గొప్ప రాజనీతిజ్ఞుడు, భారతరత్న, ప్రధానమంత్రి పదవిని చేపట్టిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆ మహానుభావుడు దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర మం త్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పీవీ నర్సింహారావు రాజకీయవేత్త మాత్రమే కాదు... బహుభాషావేత్త, కవి, రచయిత, జర్నలిస్టు, అనువాదకుడిగా అపార జ్ఞానం సంపాదించిన మహోన్నతుడు పీవీ అని కొనియా డారు.తన భూములను పేదలకు పంచి ఉ మ్మడి రాష్ట్రంలో భూ సంస్కరణలకు బీజం వేసిన భూదాత అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రధానిగా పీవీ చేపట్టిన సంస్కరణలు దేశ ఆర్థిక ప్రగతికి పునాది వేశాయన్నారు. పీవీ జన్మించిన వంగరలో పీవీ జ్ఞాన వేదికను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన బీఆర్ఎస్ ఆ హామీని విస్మరించి దన్నారు. ఇకనైనా వాటిని సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# సమాచార శాఖ మంత్రి దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

**సానుకూలంగా స్పందించిన మంత్రి పార్థ సారథి**

విశాఖపట్నం : రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ శనివారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకువెళ్లింది. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు నాయకత్వంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు పి.నారాయణ్, జి.శ్రీనివాస్, ఏపీబ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, మదన్ లు మంత్రి పార్థసారథిని కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు త్వరలో మంజూరు చేస్తామని ఇందుకు సంబంధించి 50శాతం ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు పింఛన్ల విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగు నిర్ణయం తీసుకొంటామని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా ఇల్లు కేటాయించే విషయమై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని త్వరలో ఇందుకు సంబంధించి కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు.ప్రమాద భీమా త్వరలో పునరుద్ధరణ చేస్తామని మంత్రి చెప్పారు జర్నలిస్టులకు త్వరలో అక్రిడేషన్లు మంజూరు చేస్తామని డిజిటల్ మీడియాకు



అక్రిడేషన్లుఇచ్చే విషయమై ప్రభుత్వం నియమ నిబంధనలు పాటించక తప్పదన్నారు అయితే అందరికీ న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి కొలుసు పార్థసారధి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగేష్ బాబు, టి. పి నాయుడు పాల్గొన్నారు

# తాగునీటి సరఫరా యధావిధిగా పునరుద్ధరణ,

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి, హెల్ప్ లైన్ మరియు కంట్రోల్ రూమ్ ఏర్పాటు మేయర్, కమిషనర్ తో యూనియన్ నాయకుల చర్చలు సఫలం జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్**



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ జివిఎంసి వాటర్ సప్లై విభాగం పొరుగు సేవల సిబ్బందిని తమ సమ్మెను విరమించుకోవాలని శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి కాంట్రాక్టర్స్ వర్కర్స్ అసోసియేషన్ మరియు లేబర్ యూనియన్ ప్రతినిధులతో చర్చల తరువాత, వాటర్ సప్లై విభాగం పొరుగు సేవల సిబ్బంది సమ్మెను విరమించుకోవాలని ఆయన కోరారు. జివిఎంసి వాటర్ సప్లై విభాగం పొరుగు సేవల సిబ్బంది శుక్రవారం జీతాల పెంపును కోరుతూ సమ్మెలో పాల్గొనటంతో, నగరంలో తాగునీటి సరఫరా సమస్యలు తలెత్తినట్లు పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాసరావు అదే రోజు జివిఎంసి కాంట్రాక్టర్స్ వర్కర్స్ అసోసియేషన్ మరియు లేబర్ యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపారని తెలిపారు. జివిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు, ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరం కొనసాగేందుకు ప్రత్యామ్నాయ చర్యలుగా శుక్రవారం నుంచే 495 వార్డు అమినిటీస్ సెక్రటరీలు, వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు మరియు ఇంజినీరింగ్ సిబ్బందిని జోనల్ కమిషనర్లు, వార్డ్ కార్పొరేటర్లు సంయుక్త సమన్వయంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తో రంగంలోకి దింపినట్లు తెలిపారు. అదేవిధంగా అదనపు కమిషనర్ పర్యవేక్షణలో జివిఎంసి ప్రధాన కార్యాలయం లో గల సిటీ ఆపరేషన్ సెంటర్ ( సిఓసి ) వద్ద 24%ఇ%7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్ – 0891-2507225 అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. యూనియన్ ప్రతినిధులతో చర్చల తరువాత వాటర్ సప్లై విభాగం పొరుగు సేవల సిబ్బంది సమ్మెను విరమించుకోవాలని కోరడమైనదని శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకు 50 శాతం తాగునీటి సరఫరా పునరుద్ధరించబడిందని, మిగిలిన 50 శాతం సాయంత్రానికి పూర్తిగా పునరుద్ధరించ బడుతుందని, దీనివల్ల శత శాతం తాగునీటి సరఫరా ప్రజలకు అందించబడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. వాటర్ సప్లై సిబ్బంది జీతాల పెంపు కోసం కౌన్సిల్ ఇప్పటికే తీర్మానం ఆమోదించిందని, సంబంధిత ఆదేశాల కోసం ప్రతిపాదన ప్రభుత్వం వద్ద సమర్పించబడిందని, అది ప్రభుత్వ స్థాయిలో ప్రక్రియ పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు.


# రాష్ట్రానికే గర్వకారణ...



సంతబొమ్మాళి : సంతబొమ్మాళి డెక్కన్ న్యూస్ : అత్యంత ధైర్య సాహసాలతో శత్రువులను తుద ముట్టించి భారతదేశ రక్షణ రంగంలో తనకొంటూ గుర్తింపు తెచ్చుకుని కీర్తి చక్ర అవార్డు పొందిన మల్ల రామ్ గోపాల్ నాయుడు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. భారతదేశ రక్షణ రంగంలో పనిచేస్తూ శత్రువులను తుదముట్టించిన సంతబొమ్మాళి మండలం నగిరి పెంట గ్రామానికి చెందిన మెజర్ మల్ల రామ్ గోపాల్ నాయుడు కు భారత ప్రభుత్వం ప్రకటించిన కీర్తి చక్ర అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్న సందర్భంగా శనివారం నగిరి పెంట గ్రామంలో రామ్ గోపాల్ నాయుడును ఘనంగా సన్మానించారు.వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యువత రామ్ గోపాల్ నాయుడు ను ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణ రంగంలో విశేష సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ నాయుడును, కుటుంబ సభ్యులను తమ్మినేని సీతారాం, ధర్మాన కృష్ణ దాస్, పేరాడ తిలక్ లతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీలు మేరుగ అప్పారావు, నడుపూరు శ్రీరామమూర్తి, వైయస్సార్సీపి రాష్ట్ర యువజన కెల్లి జగన్నాయకులు, సుగ్గు రామిరెడ్డి, సంపతిరావు హేమసుందర్రాజు,, కోత సతీష్, మార్పు నాగభూషణరావు, నక్కిళ్ల నరేష్, సిమ్మ సోమేశ్, సూరడ వెంకటేష్, సూరాడ రాజారావు, మల్ల రాజు, రాములమ్మ,కొన్న శ్రీరాములు, వాదాల దుర్గారావు, సీతారాం, పోలాకి మోహనరావు చిన్ని జోగా రావుయాదవ్, కనితి నారాయణమూర్తి, సర్పంచ బైరాగి, అంబటి విష్ణు, బొంగి హనుమంతరావు, బగాది దివాకర్, జనార్దన్ రెడ్డి అంగ మల్లేసు, అట్టాడ అప్పన్న, ఉప్పాడ లోకనాథం పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యావతారంలో జగన్నాథుడు

విశాఖపట్నం : శ్రీ జగన్నాథస్వామి వారి రథోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ స్వామి వారు "మత్స్య" అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం నుండి శ్రీ స్వామి వారికి విశేష అర్చనలు, సహస్రనామార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంపత్ వినాయగర్ దేవ స్థానం తరపున దేవస్థానం వ్యవస్థాపక ఫ్యామిలీ సభ్యులు టి ఆర్ చోళన్, సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి డివివి ప్రసాద్,టి రాజేశ్వరన్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఫెస్టివల్ ఆఫీసర్ టి అన్న పూర్ణ,ఈఓ టి రాజగోపాల్ రెడ్డి,అర్చకులు జగన్నధా చార్యులు తదితరులు



పాల్గొన్నారు మధ్యాహ్నం అన్నసమారాధన సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదకరంగా నిర్వహించారు.

## శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ



గాజువాక : గురుద్వార కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో శనివారం అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి బీహార్ స్టేట్ బిజెపి వైస్ ప్రెసిడెంట్ సురేష్ రుమగట్, బిజెపి సైనిక సెల్ కన్వీనర్ అగ్గాల హనుమంతరావు, బిజెపి లీడర్ ఆర్ పి సింగ్, సురేష్ సింగ్, రాజా సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి, వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతో పూజ చేసి ఏడు ప్రదక్షిణలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఈకార్యక్రమంలో పెంటకోట రాజు, కొవిరి జానకి, నాగమణి, సత్యవతి, లక్ష్మమ్మ, బొబ్బిలి స్వాతి, కుమారి, మంగ, శ్రీలక్ష్మి, పద్మ, అనిత, చాముండేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు

## విశాఖ నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి - కె.కె.రాజు




విశాఖపట్నం: జివిఎంసి తాగునీటి విభాగంలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంపు అమలు చేయాలం పెందుర్తి సర్వసభ్య సమావేశంలో కోరాడ రాజబాబు ) పెందుర్తి డెక్కన్ న్యూస్ : పెందుర్తి నియోజకవర్గానికి పర్యవేక్షకులుగా నియమితులైన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన పెందుర్తి నియోజకవర్గ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు.టూ కార్మికులు ఎప్పటికప్పుడు సమ్మెబాట పడుతున్నారు. దీంతో విశాఖ నగరంలో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది విశాఖ నగరంలో ప్రజలు తాగు నీటి కోసం చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఇలా ధర్నాలు చేస్తున్న ప్రతిసారి కొన్ని ప్రాంతాల్లో పర్మినెంట్ ఉద్యోగులతో కొంతమేర నీటి సరఫరా ప్రజలు తాగునీటి కోసం రోడ్ల మీదకు వచ్చి నిరసనలు, ఆందోళనలు చేస్తున్నారు. ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల్లో విభాగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం అయ్యే విధముగా పూర్తి స్థాయిలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు

# 265 కోట్లతో ఉద్దానం ఫేస్ -2 మంచినీటి పథకం

**శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు )**

పాతపట్నం : పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు మంచి నీరు అందించేందుకు మరో అడుగు పడింది. నియోజకవర్గంలోని బూరగాం గ్రామంలో రూ.265 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న ఉద్దానం పేజ్%-%2 మంచినీటి పథకానికి శనివారం శంకుస్థాపన జరిగింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం ఈ కార్యక్రమంలో పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పాతపట్నం ప్రజలు అనేక దశాబ్దాలుగా మంచినీటి కొరతతో బాధపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తాగునీటి సమస్య పరిష్కారానికి ఈ ప్రాజెక్టు ప్రధాన పరిష్కారంగా మారనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు, మండల స్థాయి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



కొత్తూరు కేజీబీవీ అదనపు గదులకు శంకుస్థాపన : మండలంలోని వసప గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో రూ.2 కోట్ల 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు గదులకు కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. భద్రత, అభ్యాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇక అదే కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు దాణా సబ్సిడీ కింద సహాయాన్ని పంపిణీ చేశారు. నూతనంగా అమలవుతున్న కేంద్ర సబ్సిడీ పథకాల ద్వారా రైతులకు తక్కువ ధరకే పశువుల దాణా అందుబాటులోకి రానుందని మంత్రి తెలిపారు.

## పెందుర్తి సర్వసభ్య సమావేశంలో కోరాడ రాజబాబు



పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గానికి పర్యవేక్షకులుగా నియమితులైన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన పెందుర్తి నియోజకవర్గ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు.

## గేదెల ముఖలింగం కుటుంబ సభ్యులను మాజీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

బూర్జ : ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మరణించిన సింగన్న పాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు గేదెల ముఖలింగం కుటుంబ సభ్యులను మాజీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పరామర్శించారు. శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ వీరితో పాటు జెడ్పీటీసీ సభ్యులు బెజ్జిపురం రామారావు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి రాంబాబు , నాయకులు పాల్గొన్నారు.



## గిరిజన విద్యార్థులు విద్యాభ్యాసానికి దూరం కారాదు

**రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు**




**విజయనగరం** : పాఠశాలలు మూసివేసిన కారణంగా విద్యార్థులు విద్యకు దూరమవుతు న్నాం´న్న వార్త కథనాలపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు స్పందించారు. అరుకు మండల పరిధిలో పాఠశాలలు ఉపాధ్యాయులు లేని కారణంగా మూసివేసినట్లు వచ్చిన వార్తా కథనాలపై ఆయన స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులు గిరిజన విద్యార్థులు విద్యావకాశాలు కోల్పోకుం డా చర్యలు తీసుకోవాలని కోరారు. అరుకు మండలంలో లోతేరు పంచాయతీ పరిధిలోనే అత్యధికంగా పాఠశాలలు టీచర్‌లేక మూత పడ్డాయని లోతేరు పంచాయతీ పరిధి వంతలగుడ, తోడుబంద, ఈడారి, దంసానివలస, బొరకాలవలస, లండిగుడ, కాగువలస, తదితర పాఠశాలలు ఇప్పటికీ తెరుచుకోలేదనే పత్రిక కథనాలలో కథనాలు వచ్చాయి. వీటిపై చైర్మన్ శంకరరావు స్పందిస్తూ గిరిజన విద్యార్థులలో బడి ఈడు పిల్లలందరూ విద్యనభ్యశించేలా చూడాలన్నారు. ఆయా గ్రామాలలో విద్యార్థుల పాఠశాల విద్యపై క్షేత్ర స్థాయిలో విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాని కోరారు.

## 12 కోట్లతో వైద్య కళాశాలకు త్రాగునీటి పథకం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ )**



**విజయనగరం** :

ప్రభుత్వ వైద్య కళాశాలకు రూ 12 కోట్లతో ప్రతిపాదించిన త్రాగునీటి సరఫరా పథకం నిర్మాణ పనులను పదిరోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. రోజుకు 1 మిలియన్ లీటర్ల నీటిని సరఫరా చేసేందుకు మొయిద వద్ద చంపావతి నదిపై ఈ పథకాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం, నీటి సరఫరాపై తమ ఛాంబర్‌లో శనివారం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుత నీటి లభ్యత, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, ఇతర సమస్యలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ చంపావతి నీటి పథకం పనులను పదిరోజుల్లో ప్రారంభించి, ఏడాదిలోపల పూర్తి అయ్యేటట్టు చూడాలని ఆదేశించారు. మరో ఏడాది తరువాత వైద్య కళాశాలలో పిజి కూడా ప్రారంభమయ్యే అవకాశం ఉందని, తద్వారా విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. అప్పటి అవసరాలకు అనుగుణంగా పథకాన్ని నిర్మించాలని సూచించారు.౹అందుబాటులో ఉన్న 6 బోరుబావుల్లో నీరు రీఛార్జ్ అవ్వడానికి వీలుగా నీటి సేకరణ కట్టడాలను, నీటిని నిల్వ ఉంచేందుకు సంప్ ట్యాంకును వారం రోజుల్లో నిర్మించాలని ఆదేశించారు. ప్రస్తుతం నీటి అవసరాలు తీర్చేందుకు తాత్కాలికంగా అలాగే జెఎన్‌టియు జంక్షన్ నుంచి మెడికల్ కాలేజ్ వరకు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మలీల, మున్సిపల్ కమిషనర్ పి నల్లనయ్య, డిపిఓ మల్లిఖార్జునరావు, గ్రౌండ్ వాటర్ డిడి జి.శ్రీనివాసరావు, ఏపిఎంఎస్ఐడిసి ఇఇ ఎన్.భారతి, పబ్లిక్ హెల్త్ ఈఈ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## నషాముక్త భారత్ పోస్టర్ ఆవిష్కరణ



విజయనగరం: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచేందుకు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దులు, హిజ్రాల సంక్షేమశాఖ రూపొందించిన తమ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సహాయ సంచాలకులు ఆశయ్యతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రక్తహీనతను నివారించాలి




పార్వతీపురంౕ : పార్వతీపురం ఐటీడిఎ పరిధిలో ఏ ఒక్కరూ రక్తహీనతతో బాధపడరాదని ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ మహిళలు, గర్భిణీలకు పిలుపు నిచ్చారు. అనీమియా ముక్త్ భారత్ లో భాగంగా గర్భిణీలు, మహిళలకు బలవర్ధకమైన ఆహారం కలిగిన కిట్ల పంపిణీ కార్యక్రమం లీ ఫార్మా లిమిటెడ్, నాబార్డ్ బ్యాంక్ సౌజన్యంతో కొమరాడలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి పీఓ ముఖ్యఅతిథిగా పాల్గొని దీక్ష మహిళా సంక్షేమ సంఘంలోని సభ్యులకు కిట్లను పంపిణీ చేశారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోక పోవడం వలన రక్తహీనత ఉంటుందని, కావున ఈ కిట్ ద్వారా అందించిన వస్తువులను క్రమం తప్పకుండా తీసుకోవడం వలన రక్తహీనతను నివారించవచ్చుని సూచించారు. అనంతరం కొమరాడ లోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడి విద్యార్థులతో సంభాషించిన ఆయన వంటగది సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత పరిమాణాలను తనిఖీ చేశారు. అలాగే అనారోగ్య గదిని తనిఖీ

**బాధిత కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్**

## భీమా చెక్కు ఎమ్మెల్సీ రఘురాజు చేతులు మీదుగా అందజేత




శృంగవరపుకోట: ఎమ్మెల్సీ రఘురాజు ఆధ్వర్యంలో శృంగవరపుకోట(శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ రఘురాజు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏ జి యం డి రామకృష్ణ ఆధ్వర్యంలో 11, 31, 558/- రూపాయల చెక్కు ను నామిని అయిన చిప్పాడ రమాదేవి కి అందించారు. చిప్పాడ రమనాజీ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో 1లక్ష రూపాయలు పాలసీ గత సంవత్సరం తీసుకున్నారు. పాలసీ తీసుకున్న 13 నెలల కాలంలో అనుకోకుండా మరణించారు. నామిని కి 11లక్షల 33 వేల 558 రూపాయలు కంపెనీ నుంచి అందించారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్క కుటుంబం ఇన్సూరెన్స్ కట్టుకోవడము వలన ఆర్థిక ఇబ్బందులు ఉండవు. భవిష్యత్తు రోజుల్లో మీ కుటుంబ అవసరాలకు, పిల్లలు చదువుకోవడానికి పలు అవసరాలకు ఉపయోగ పడతాయి. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇంత వేగంగా నామిని కు అమౌంట్ అందించి ఆర్థికంగా ఆదుకోవడమైనది. ప్రతీ ఒక్కరూ ముందుగా ఇన్సూరెన్స్ చేయించండి. ఆర్థికంగా బలపడి కుటుంబాలకు భరోసా గా ఉండమని సూచించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతీ కుటుంబం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకొని కుటుంబానికి రక్షణ గా ఉండాలన్నారు. రమనాజీ మా కంపెనీ లో పాలసీ తీసుకున్న 13 నెలల వ్యవధి లో మరణించడం బాధాకరమని ఆ కుటుంబానికి పాలసీ క్లెయిమ్ అమౌంట్ ఇచ్చి అండగా ఉంటామని అన్నారు.

## కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు అపి ప్రజా పరిపాలన చేయాలి



టెక్కలి:శ్రీకాకుళం జిల్లా టెక్కలి జడ్పీటీసీ ప్రజా సమస్యలపై గొంతై ధ్వజమెత్తిన దువ్వాడ వాణి శనివారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వ సభ్య


**జడ్పీటీసీ దువ్వాడ వాణి**

సమావేశంలో భాగంగా టెక్కలి జడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి టెక్కలి మండలంలో గల నిధుల వినియోగం గూర్చి, టెక్కలి మండలంలో చెక్ పవర్ రద్దులు, ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు,టెక్కలి మేజర్ పంచాయతీలో శానిటేషన్ లైటింగ్ అందజేయాలని, కుక్కల బెడదను నివారించాలని అలానే ప్రభుత్వం మంజూరు చేసిన హుదూద్ భవనానికి కోసం కనీస సౌకర్యాలు అయిన విద్యుత్ మరియు త్రాగునీరు అందించాలని జరగని ధ్వజమెత్తారు ఇవి జరగని పక్షంలో నిరహార దీక్ష చేస్తానని అన్నారు. వీరితో పాటుగా టెక్కలి ఎంపీపీ ఆట్ల సరోజినమ్మ కలరు.

# ఏరియా ఆసుపత్రి లో ఆధునిక వైద్య సేవలు

**రాష్ట్ర చిన్న, మధ్య తరహా**

**పరిశ్రమలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



గజపతినగరం డెక్కన్ న్యూస్ : గజపతినగరం పరిసర మండలాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. శనివారం గజపతినగరం, ఏరియా హాస్పిటల్ కు రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ వారు వైద్య పరికరాలు విరాళంగా అందజేసిన కార్యక్రమంలో రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుమారు 17 కోట్ల రూపాయలతో ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా పరిసర నాలుగు మండలాల ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి 50 లక్షల రూపాయల ఆధునిక వైద్య పరికరాలు అందజేయడం జరుగుతుందని, ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉన్నారని తద్వారా ఆధునిక వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. దీనితోపాటుగా సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా విశాఖపట్నం రౌండ్ టేబుల్ సంస్థ వారు అందజేసిన 15 లక్షల రూపాయల విలువ చేసే అనుస్తిసియా వర్క్ స్టేషన్, పల్స్ మానిటర్ ఐసీయూ మానిటర్ వంటి ఆధునిక పరికరాలను ఆసుపత్రికి అందజేసినట్లు తెలిపారు. అంతేకాకుండా బీడీఎల్ సంస్థ వారు 10 లక్షల రూపాయల విలువ చేసే ఉపకరణాలను అందజేసినట్లు మంత్రి తెలిపారు. ఆసుపత్రికి సిఎస్ఆర్ ఫండింగ్ ఉపకారణాలను అందజేసిన సంస్థల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



పాచిపెంట : ముఖ్యమంత్రి సహాయనిధి ( సిఎంఆర్ఎఫ్ ) నుండి మంజూరైన మూడు లక్షల రూపాయల చెక్కులను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లబ్ధిదారులకు అందజేశారు. నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ఉంటారని ఆమె అన్నారు. ఈ సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రతి పాటి రాజారావుకి రూ 45,751 (సాలూరు) ,గుల్లిపల్లి రియానిషి శ్రీనిధికి రూ 1,85,701 (పిట్టాడ ,మెంటాడ),

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

ఎర్ర మురళి కృష్ణ కి రూ 85,000 ( పిట్టాడ , మెంటాడ ) మంజూరు చేయబడింది. మొత్తం రూ 3,00,503 విలువైన చెక్కులు లబ్దిదారుల చేతికి మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు మంత్రి గుమ్మిడీ సంధ్యారాణి కి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఆనారోగ్య సమస్యల సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో దోహదపడిందని వారు పేర్కొన్నారు. అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని మంత్రి గుమ్మిడీ సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి వ్యక్తికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై స్పందిస్తూ విశ్వాసం కలిగించేలా కార్యకర్తలు పని చేయాలి



పాచిపెంట్ : ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల యొక్క మనసు లలో విశ్వాసం కలిగించేలా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచించారు. శనివారం సాలూరు టిడిపి పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జిలతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి మరియు సాలూరు నియోజకవర్గం పరిశీలకులు కిమిడి నాగార్జున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో సాలూరు నియోజకవర్గ పరిశీలకులు కిమిడి నాగార్జున, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్తిబాబు పాల్గొని పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై మార్గదర్శకాలు అందించారు. పార్టీ శ్రేణులు గ్రామ స్థాయి నుంచీ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. ప్రజల సమస్యలపై సానుభూతితో స్పందిస్తూ వారి మనసులలో విశ్వాసం కలిగించేలా పార్టీ కార్యకర్తలు పని చేయాలన్నారు. బూత్ స్థాయిలో పార్టీ స్థిరత కోసం ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవాలని సూచించారు. మునుపటి ఎన్నికలలో వచ్చిన లోపాలను విశ్లేషించి, భవిష్యత్తులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యులను చేయాలన్నది సమావేశంలో ప్రధాన చర్చాంశంగా నిలిచింది. ఈ సమావేశం ద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం, స్పష్టత, ఏకతాటిపై ముందుకెళ్లే సంకల్పం ఏర్పడినదిగా మంత్రివర్యులు పేర్కొన్నారు.



## జులై 5న జాతీయ లోక్ అదాలత్

**విజయనగరం** :

స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో జులై 5న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో వాహన ప్రమాదాలు, బ్యాంకులకు సంబంధించిన కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎన్ఐ ఏక్ట్, ఎక్సైజ్ కేసులు, కుటుంబ వివాదాలు, కార్మిక సంబంధిత కేసులను పరిష్కరించుకోవచ్చని సూచించారు. పూల్‌బాగ్ కాలనీ హనుమాన్ నగర్‌లోని ఎంఆర్‌విఆర్‌జిఆర్‌పిజి బాయ్స్ హాస్టర్ ప్రాంగణంలోని నూతన కోర్డు భవనంలో ఆరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**గంట్యాడ తహసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి గంట్యాడ ఎస్పై సాయి కృష్ణ**



గంట్యాడ:

గంట్యాడ మండలం కొండ తామరాపల్లి గ్రామంలో పుస్తక నిక్షిప్త కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంట్యాడ మండలం తహసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి గంట్యాడ ఎస్పై సాయి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని వాటిని వినియోగించు కోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలు ఉంటాయన్నారు. బాగా చదువుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. గ్రంథాలయం ఏర్పాటు చేసి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షదాయకమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడెల ముత్యాల నాయుడు ,, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మాసారపు ఎరుకు నాయుడు, గ్రామ పెద్దలు బీ జగన్నాథం , కోడెల శ్రీనివాసరావు, శీర నాగేశ్వరరావు ,యర్ర చంద్రమ్మ, కోడల వెంకటరమణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**గంట్యాడ మండలం టీడీపీ గ్రామ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎన్నికల పర్యవేక్షకురాలు వనజాక్షి**



గంట్యాడ : గంట్యాడ మండలం టీడీపీ గ్రామకమిటీ సమావేశం రామవరం లో గ్రామకమిటీ ఎన్నికల పర్యవేక్షకురాలు శ్రీమతి వనజాక్షి సమక్షంలో జరిగింది. ఈ సమావేశానికి మండలం టీడీపీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, కొప్పల వెలమ డైరెక్టర్ అల్లు. విజయ్ కుమార్, రంధి రాము, గంట్యాడ మండలం టీడీపీ ఉపాధ్యక్షులు జి.శ్రీనివాస్ రావు, రామవరం, రావివలస, సిరిపురం, మురపాక గ్రామాల టీడీపీ నూతన అధ్యక్షులు, మరియు కార్యకర్తలు పాల్గున్నారు.

## మన జల వనరులను మనమే కాపాడుకోవాలి



**శృంగవరపుకోట** :

మన జల వనరులను మనమే కాపాడుకోవాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. విజయనగరం జిల్లా ఎస్ కోట మండలం కొట్టాం ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ నేతృత్వంలో జల వనరుల పరిరక్షణ కోసం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ హితంగా జీవించాలని కోరారు. జల వనరులను సద్వినియోగం చేసుకోవాలని, పక్కనే ఉన్న నదిలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. శీతోష్ణస్థితి వేడెక్కకుడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఔషధ, పండ్ల జాతి, పక్షులు గూళ్ళు పెట్టుకునే మొక్కలు నాటి పెంచాలి అని వివరించారు. విద్యార్థులకు చదువు తో పాటు సంస్కారం, ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు పి విజయం రామ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరులను కాపాడుకోవాలని కోరారు. జలవనరుల పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. శీతోష్ణస్థితి వేడెక్కుతుందని అన్నారు. దీని నుంచి బయట పడేందుకు అధికంగా మొక్కలు నాటి పెంచాలని, అడవులను కాపాడండి అని కోరారు. బయాలజీ టీచర్ పి స్వప్న మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మాట్లాడారు

### విద్యుత్ డిజిటల్ మీటర్లతో
# సంక్షేమ పథకాలకు కోత

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నయ్య పడాల్**



చింతపల్లి,: డిజిటల్ విద్యుత్ మీటర్లతో సంక్షేమ పథకాల రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడుబోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శుక్రవారం చౌడుపల్లి పంచాయితీ వాముగెడ్డ గ్రామంలో గిరిజన విద్యుత్ వినియోగదారుల ఇళ్లకు వెళ్లి విద్యుత్ మీటర్ , విద్యుత్ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై విద్యుత్తు డిజిటల్ మీటర్లు అమర్చేందుకు ఒప్పందం చేసుకుందని అందులో భాగంగానే మన రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఇప్పటికే ఆ మీటర్లు అమర్చారని ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ డిజిటల్ మీటర్లతో విద్యుత్ బిల్లులు అధికంగా వచ్చే అవకాశం ఉందని దానివల్ల ఇప్పటివరకు పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు రద్దయ్యే అవకాశం లేకపోలేదన్నారు. పేదలు, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు 300 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్తు వస్తుందని ఈ డిజిటల్ మీటర్లతో ఆ ఉచిత విద్యుత్తు అవకాశమే ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. 300 యూనిట్లు దాటితే రేషన్ కార్డు, పెన్షన్, రైతు భరోసా, పీఎం కిసాన్, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు రద్దయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల అల్లూరి జిల్లాలో డిజిటల్ మీటర్లు అమర్చటానికి యువకులు కావాలని 15 వేల రూపాయల జీతం చెల్లిస్తామని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటిస్తున్నారని ముందు మండల కేంద్రాలలోని వ్యాపార సముదాయాలలో అమర్చి తర్వాత గృహాలకు అమర్చుతారని నమ్మబలుకుతున్నారన్నారు. విద్యుత్ డిజిటల్ మీటర్లలో మొబైల్ కు వాడే చిప్ ఒకటి మీటర్ కు అమరుస్తారని ముందుగానే డబ్బులు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలని అప్పుడే మీటర్ పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అందుకే గృహ వినియోగదారులు విద్యుత్ డిజిటల్ మీటర్ విధానాన్ని వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబు, వాముగెడ్డ గ్రామానికి చెందిన గృహిణులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

# ఘనంగా సబ్బవరం గ్రామ దేవత శ్రీదుర్గ మాంబా దేవి ఆరవ వార్షికోత్సవ వేడుకలు





సబ్బవరం,:శ్రీదుర్గ మాంబా దేవి ఆరవ వార్షికోత్సవ వేడుకల నేపథ్యంలో గత మూడు రోజుల నుండి దేవస్థాన ఆస్థాన పండితులు రేజేటి శేఖర్ అమ్మవారిని ధూప దీప నైవేద్య%శీ%ల మధ్య ప్రత్యేక పూజలు చేపడుతున్నారు.అనకాపల్లి జిల్లా సబ్బవరంలో సుమారుగా 10,12 గ్రామాల ప్రజలు నిత్య%శీ% ఈ తల్లిని ఆరాధ్య దేవతగా కొలవడం జరుగుతుంది. అమ్మవారి ఆలయ ఆరవ వార్షికోత్సవ మహా వేడుకలను గ్రామ ప్రజలు గ్రామ కమిటీ సభ్యులు భక్తులు యావన్మంది అమ్మవారికి ఈ మూడు రోజులు కూడా ధూప దీప నైవేద్యంలు సమర్పించి ఆ మహా తల్లికి ఇష్టమైన రోజున సుమారుగా 5000 మందికి పైగా తల్లి పాదాల చెంత అన్న సమారాధన చేసారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు అమ్మవారి భక్తులు అందరూ పాల్గొని. ఆరవ వార్షికోత్సవ మహా వేడుకను కనుల వైభవంగా జరుపుకున్నారు.ఈ అమ్మవారు ప్రజలందరికీ అష్టఐశ్వర్య భోగభాగ్యాలు ప్రసాదించాలని భక్తులను ఎల్లవేళలా చల్లగా కాపాడాలని వేడుకుందాం

# తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు అందించాలి


**ఎంపీడీవో త్రివిక్రమరావు**



గుమ్మలక్ష్మీపురం,:మండలంలో ఉన్న 27 గ్రామపంచాయతీల ప్రజలు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు ప్రతిరోజు అందివ్వాలని ఎంపీడీవో త్రివిక్రమ రావు తెలిపారు. శుక్రవారం ఆయన మండ పంచాయతీని సందర్శించి ప్రజలకు పలు సూచనలు చేశారు. పంచాయతీలో ప్రతిరోజు గ్రీన్ అంబాసిడర్లు ఆటో రిక్షాలపై వస్తున్నారని వీరికి ప్రజలు పూర్తిగా సహకరించి తడి చెత్త పొడి చెత్తలను వేరువేరుగా అందిస్తే గ్రీన్ అంబాసిడర్లు డంపింగ్ యార్డ్ కు తీసుకువెళ్తారని అన్నారు. డంపింగ్ యార్డ్ లో నిర్దేశించిన ప్రదేశంలో ఆ చెత్తను వేరువేరుగా వాళ్ళు దింపుతారని అన్నారు. మండ గ్రామంలో 180 ఇల్లు ఉన్నాయని ఇద్దరు గ్రీన్ అంబాసిడర్లను నియమించామని అన్నారు. అలాగే గ్రామంలో ఆశ వర్కర్లు కూడా ఉన్నారని ఏదైనా ఆరోగ్య విషయాల్లో సలహాలు సూచనలు చేస్తారని తెలిపారు. అలాగే గ్రామంలో 600 కేజీల వర్మీ కంపోస్టు షెడ్ లు ఉన్నాయని ప్రజలు ఇచ్చిన తడి చెత్త పొడి చెత్తలను వర్మీ కంపోస్టు షర్టులో గ్రీన్ అంబాసిడర్లు వేస్తారని తెలిపారు. అనంతరం ఆయన గ్రామంలో ఉన్న 20వేల లీటర్ల రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. రోజుకు రెండుసార్లు రక్షిత మంచినీటి పథక%శీ% ట్యాంకును నింపాలని ప్రజలకు అందుబాటులో ప్రతిరోజు నీటిని అందించాలని తెలిపారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ ఇతర సిబ్బంది ఉన్నారు

### పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు
# అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి

**ప్రముఖ వైద్యాధికారిణి పైడి హేమలత**



పాత గాజువాక,: వైద్య వృత్తిని చేపట్టిన ప్రతీ ఒక్కరు పేదప్రజల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని,తద్వారా పేద బడుగు బలహీన అట్టడుగు మద్యతరగతి వర్గాల ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పాటుచేసుకోవడమే కాకుండా,ఉత్తమ ప్రజా వైద్యులుగా విలసిల్లుతారని పెదగంట్యాడ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పైడి హేమలత అన్నారు.జీవీఎంసీ 75వ వార్డు పరిధి నెల్లిముక్కు గ్రామంలో గల పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన వైద్యాధికారిగా విధులను నిర్వర్తించిన కాసుకుర్తి రమేష్ బాబు అనకాపల్లి జిల్లాలో వేచలం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్ళారు,ఆయన స్థానంలో డాక్టర్.మంద్రు సంపత్ కుమార్ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో విధులను నిర్వర్తిస్తున్న ప్రతీ ఒక్కరు అంకితభావంతో సేవలను అందించాలని కోరారు,నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్.మంద్రు సంపత్ కుమార్ ను డాక్టర్.పైడి హేమలత,ఆరోగ్య విస్తరణాధికారి తనకాల సత్యనారాయణ పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందన శుభాకాంక్షలను తెలియజేశారుఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు ధర్మాసనం త్రివేణి,పెందుర్తి అరుణ,లాబ్ టెక్నిషియన్ రాంబాబు,కసిరెడ్డి సుజాత,ఓపీ ఏఎన్ఎం శీరం సౌజన్య,ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొని డాక్టర్.సంపత్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## అత్యంత వైభవంగా పునర్వసు హెూమం

సింహాచలం,:శ్రీ స్వామివారి సింహగిరి పై గల గంగధార సమీపంలో గల ఉప ఆలయం రామాలయంలో శ్రీరాముని జన్మ నక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని శ్రీరామ షడక్షరి సంక్షిప్త రామాయణం పారాయణం అత్యంత వైభవంగా జరిపించారు. ప్రతి నెల శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని శ్రీ స్వామివారి ఉపాయాలయమైన రామాలయం నందు పునర్వసు హెూమం అత్యంత వైభవంగా జరిపిస్తారు.హెూమం సందర్భంగా శ్రీరాముని సంక్షిప్త రామాయణ పారాయణం శ్రీరాముని షడక్షరి పారాయణం స్వామివారి ఆలయ వేద పండితులు అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో శ్రీరామచంద్రమూర్తిని ఒకసారి ఆయన గుణగణాలను బాలరాముని స్మరించుకుంటూ

శ్రీ సంక్షిప్త రామాయణం శ్రీరాముని షడక్షరి పారాయణం కార్యక్రమంలో ఉద్యోగులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వరద సహాయక చర్యలపై అన్ని శాఖల అధికారులతో సమావేశం

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

రాజవొమ్మంగి/చింతూరు,: ఈ సంవత్సరం వరదలను ఎదుర్కొనేందుకు అధికారులతో సిబ్బందితో ఎక్కడికక్కడ వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బందితో వరద సహాయక కార్యక్రమాలపై కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చింతూరు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిలు అపూర్వ భారత్ కట్టా సింహాచలం ఎఎస్పి మీనా అసిస్టెంట్ కలెక్టర్ కమల చిరంజీవి నాగ వెంకట సతీష్, డిఎఫ్ఓ బాబిత ఏపీవో జనరల్ పి. జగన్నాథంలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరద ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే%శీ%దుకు మండలాల వారీగా అధికారులను సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఎక్కడికక్కడ ముందుగానే తరలి%శీ%చి వరద బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. వరదలు వచ్చిన వెంటనే ముందుగానే వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు లాంచీలు, పడవలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఆయిల్ కూడా ముందుగానే సంబంధిత మండలాలకు తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు. గత సంవత్సరం వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని ఐటీడీఏ మండల గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా వరదలకు సంబంధించిన సమావేశం ముందుగా



మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. భద్రాచలంలో వరదలకు సంబంధించిన హెచ్చరికలు వచ్చిన వెంటనే ముంపు బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం ఎన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసింది, ఎన్ని గ్రామాలు ముంపునకు గురైంది ఎంతమంది బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించింది ఎన్ని మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బాధితులకు పంపిణీ చేసింది ఎన్ని పశువులను వరద ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించింది ఎన్ని కంట్రీ బోట్లు ఏర్పాటు చేసింది ఎన్ని లాంచీలు ఏర్పాటు చేసింది ఒక్కొక్క మండలంలో ఎన్ని స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసింది ఎన్ని కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసింది ఎన్ని లైఫ్ జాకెట్లు ఉపయోగించింది ఒక్కొక్క మండలంలో ఎన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది ఎన్ని జనరేటర్లు ఏర్పాటు చేసింది, పారిశుధ్య కార్యక్రమాలు ఏవిధంగా నిర్వహించింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చింతూరు ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ జిల్లా కలెక్టర్ కు వివరించారు ముంపునకు సంబంధించిన అన్ని గ్రామాలలో బోర్లు, వాటర్ ట్యాంకులు మరమ్మత్తులు ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలని ఆయన అన్నారు. వరదల సహాయ కార్యక్రమాలలో ఎన్జీవోలను కూడా ఇన్వాల్వ్మెంట్ చేయాలని ఆయన తెలిపారు. ముంపునకు సంబంధించిన గ్రామాల గ్రీవెన్స్ దరఖాస్తులను స్వీకరించి మండల అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం ద్వారా వరద సహాయక కార్యక్రమాలపై ఒక భరోసా ఇవ్వాలని ఆయన చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా కిందిస్థాయి వారికి తెలియజేసే విధంగా వరదలకు సంబంధించిన వివరాలు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులో వివిధ రకాలైన మందుల అందుబాటులో పెట్టాలని అదేవిధంగా ఎక్కడికక్కడ మలాథిన్ స్ప్రేయింగ్ చేయించాలని ఆయన అన్నారు. ముంపు మండలాల పరిధిలో వైర్లెస్ సెట్లు ఉపయోగించడం జరుగుతుందని చెప్పారు. ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలు మండల స్థాయి అధికారుల ప్రతిపాదనలు వరద బాధితుల సహాయ కార్యక్రమాలు ఏర్పాటుకు పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. నాలుగు మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. వరదల సమయంలో కరెంటు లైన్మెన్లు అందుబాటులో ఉండాలని అన్నారు. తాసిల్దార్లు, ఎంపీడీవోలు కోఆర్డినేషన్తో వరదల సమయంలో 24%ఇ%7 పనిచేయాలని అన్నారు. ప్రజలందరికీ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్, వెలుగు ఏపిడి దేగలయ్య, డి ఎల్ పి ఓ నరసింగరావు, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య, ఏ ఎం ఓ విజయ భాస్కర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖలకు సంబంధించిన

# అంగరంగ వైభవంగా ఇస్కాన్ శ్రీ జగన్నాథ రథయాత్ర

విశాఖపట్నం: సాగర్ నగర్ ఇస్కాన్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు సాంబాదాస్ ఆధ్వర్యంలో 18వ సారి శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర మంగళధ్వని , కోలాటం , భజనలు,



సంకీర్తనలు, హరే కృష్ణ మహా మంత్ర సంకీర్తన , జై జగన్నాథ నామస్మరణతో అంగరంగ వైభవంగా జరిగింది. సుభద్ర బలబద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక రథంపై ఉంచి బ్రహ్మాండమైన శ్రీ జగన్నాథ రథయాత్ర మహెూత్సవాన్ని నిర్వహించారు ఈ రథయాత్ర మహెూత్సవాన్నినగర మేయర్ పీలా శ్రీనివాసరావు వీఎమ్మార్డియే చైర్మన్ ప్రణవ గోపాల్శాసనసభ్యులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్, పి వి జి ఆర్ గణబాబు , సాగర్ నగర్ ఇస్కాన్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు సాంబదాస్ మాతాజీ నితాయ్ సేవిని రథం ముందు కొబ్బరికాయ కొట్టి సేవా భవంతో చీపుర్లతో ఊడ్చి ప్రారంభించారు . వేలాదిమంది భక్తజన సందోహంతో జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వద్ద నుండి ప్రారంభమైన శ్రీ జగన్నాథ రథయాత్ర డాబాగార్డెన్స్ , జగదాంబ సెంటర్ , రామ్ నగర్ మెయిన్ రోడ్డు మీదుగా సాగి గురజాడ కళాక్షేత్రం వద్ద ముగిసింది . ప్రధాన రహదారుల్లో నిలబడి శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాన్ని తిలకిస్తున్న పురవాసులకు దారి పొడవునా స్వామివారి ప్రసాదాన్ని అందజేసారు. అనంతరం గురజాడ కళాక్షేత్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై బలబద్ర సుభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి వారికి అర్చకులు వేదమంత్రాలతో అర్చన నిర్వహించారు . శ్రీ జగన్నాథ స్వామి వారి అవతార విశిష్టతను సాంబదాస్ ప్రభుజి శ్రీ జగన్నాధుని లీలలను మాతాజీ నీతాయ్ సేవిని వారి ఆధ్యాత్మిక ప్రసంగం ద్వారా భక్తులకు తెలియజేశారు . భక్తులే స్వయంగా తయారు చేసి తీసుకుని వచ్చిన 1008 రకాల ప్రసాదాలను స్వామికి నివేదించి మంగళ హారతి మంత్రపుష్పాలను సమర్పించారు . శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహెూత్సవంలో పాల్గొన్న భక్తులు స్వామీజీ మాతాజీచే ప్రసాదాలను అందుకున్నారు . గురజాడ కళాక్షేత్రం వేదికపై ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక అంశాలు అందర్నీ అలరించాయి



. విచ్చేసిన భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించారు .ఆధ్యాత్మిక భావనతో వేడుకగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర మహెూత్సవంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ , వంశీ ప్రభు , జ్యోతి , ఇస్కాన్ జీవితకాల సభ్యులు , పుర ప్రముఖులు , సేవకులు , వలంటీర్లు , మహిళా సేవకులు పాల్గొన్నారు . గురజాడ కళాక్షేత్రం ప్రాంగణం శ్రీ జగన్నాథ నామస్మరణతో మారుమ్రోగింది

# కోల్‌కతా లా కాలేజీ ఘటనపై 'సిట్' ఏర్పాటు



### ఐదుగురు సభ్యులతో ప్రత్యేక బృందం
### పోలీసుల అదుపులో సెక్యూరిటీ గార్డు
### రెండో రోజు వెల్లువెత్తిన నిరసనలు

కోల్‌కతా, జూన్ 28: దక్షిణ కోల్‌కతాలోని కస్బా 'లా' కాలేజీ విద్యార్థిని గ్యాంగ్ రేప్‌పై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృం దాన్ని (సిట్) ఏర్పాటు చేసినట్లు కోల్‌కతా పోలీస్ అధికారులు తెలిపారు. సమగ్ర దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన బృందానికి అసిస్టెంట్ ర్యాంక్ అధికారి సారథ్యం వహించనున్నారు. ఇప్పటికే విద్యార్థినిపై అత్యాచార కేసులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తాజాగా శనివారం కాలేజీ సెక్యూరిటీ గార్డు పినాకీ బెనర్జీని అరెస్టు చేశారు. విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన సమయంలో పరిసరాల్లోనే ఉన్నప్పటికీ తన బాధ్యత నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహించాడనే కారణంతో పినాకి బెనర్జీని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. కాగా విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ బీజేపీ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. ఘటనపై లా కాలేజీ యాజమాన్యం స్పందించకపోవడంతో శనివారం భారీ ర్యాలీగా తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలు లా కాలేజీ క్యాంపస్‌లోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే బారికేడ్లు పెట్టి పోలీసులు వీరిని అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే బుధవా రం రాత్రే విద్యార్థినిపై అత్యాచార ఘటన జరిగిందని, త్వరలో జరగనున్న పరీక్షల కోసం అప్లికేషన్ పూర్తి చేయడానికి ఆమె కాలేజీకి వెళ్లినప్పుడు ఈ సంఘటన చోటుచేసుకుందని పోలీసులు పేర్కొన్నారు. ఇక వైద్యుల పరీక్షలో తాజాగా విద్యార్థిని మెడ, ఛాతీ భాగా ల్లో గుర్తులున్నట్టు బయటపడింది.

## రైలు ప్రమాదంలో యువకుడు మృతి

టెక్కలి : శ్రీకాకుళం జిల్లా నౌపాడ రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం తెల్ల వారి జామున జరిగిన రైలు ప్రమాదంలో టెక్కలి మం డలం అక్కవరం గ్రామానికి చెందిన బంధపు. హరి కృష్ణ వయస్సు 26 దుర్మార్ణం చెందారు. ఇతను రైల్వే లో ఒప్పంద కార్మికుడుగా ఇతడు విశాఖపట్నం నుండి వీదులు ముగించుకొని తిరిగొస్తుండాగా ప్రమాదానికి గురయ్యారు. రైలు దిగే క్రమంలో జారిపడటంతో తీవ్ర గాయాలు అయి అక్కడక్కడే మృతి చెందారు. తండ్రి లచ్చయ్య కొన్నేళ్ల క్రిందట మృతి చెందగా తల్లి దాలమ్మా కూలి పని చేసుకొని కాలం గడుపుతుంది. ఇతనుకు ఇద్దరు వివాహం అయినా సోదరులు ఉన్నారు. హరికృష్ణ కు ఇటీవలే వివాహం నిశ్చయం అయ్యింది. ఈ ఆగస్టు 13వ తేదిన పెళ్లి జరగాల్సి ఉండగా అందుకు తగిన ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నారు. చేతికి ఆందోచ్చిన కూమారుడు మృతి చెందటంతో ఆ కుటుంబం రోడ్డు న పడవలసి వచ్చింది. ఈ ఘటన పై పలాస జి ఆర్ పి ఎస్ ఐ. ఎస్. కె. షరీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తదంతరం మృతదేహం పోస్టుమార్టం చేసి బాడీ ని కుటుంబ సభ్యులు కు అప్పజెప్పటం జరిగింది.

## ముస్సిపల్ కమిషనర్‌గా తమ్మినేని రవి

ఆముదాలవలస న్యూస్ : ఆముదాలవలస పుర పాలక సంఘ కమిషనర్ గా తమ్మినేని రవి నియమితులైన ట్లు సమాచారం. రవి ప్రస్తుతం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీషన్లో విధులు నిర్వహిస్తున్నారు. ఆము దాల వలస లోని పలు ఆలయాలకు ఈవోగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ ఈనెల ఉద్యోగ విరమణ చేయనున్నారు. తమ్మినేని రవి మున్సిపల్ కమిషనర్ గా జూలై 5వ తేదీన విధులు చేరుతారు.

## ఆటోలకు సురక్ష స్టిక్కర్లు



బూర్జ :శ్రీకాకుళం జిల్లా బూర్జ పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రవల్లిక ఆదేశాల మేరకు ఏ ఎస్సై రమణ నెత్రుత్వంలోని బృందం మండల పరిధిలోని ఆటోలకు సురక్ష స్టిక్కర్లు అతికించారు. ఈ సురక్ష స్టిక్కర్ల ద్వారా ప్రతి ఆటోకు సీరియల్ నెంబర్ తో పాటు క్యూఆర్ కోడ్లు అతికించి ఆటోల యజమానులు, మరియు డ్రైవర్ల డేటాను ఆ కోడ్ లో నిక్షిప్తం చేస్తున్నారు. ప్రయాణ సమయంలో ఏదైనా వస్తువులు మర్చిపోయిన లేదా ఏమైనా విపత్కర పరిస్థితులు ఎదురైనా సదరు కోడ్ బూర్జ పోలీస్ స్టేషన్లో చెప్పినట్టులైతే నిమిషాల వ్యవధిలో సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఎస్ఐ ప్రవల్లిక, ఏఎస్ఐ రమణ తెలిపారు.

### కూటమి ప్రభుత్వం
## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది



పాతపట్నం :
ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తూ అరాచక పాలనపై తప్ప అభివృద్ధి పైన దృష్టి సారించడం లేదు అని వైస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు మరియు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం చట్టాన్ని చేతుల్లోకి తీసు కొని చేస్తున్న అఘాయిత్యాలు, వైఎస్. జగన్మోహన్ రెడ్డి భద్రత విషయంలో హోరీమ్ మంత్రి వంగళపూడి అనిత చేసిన వ్యాక్యలపై జగన్ భద్రత పై పనికిమాలిన, బాధ్యతారాహిత మైన మాటలు మాట్లాడవద్దు. ఆయన ఒక శాసన సభ్యులునే కాదు గౌరవ మాజీ ముఖ్య మంత్రివర్యులు అని గుర్తుపెట్టు కోవాలి. ఒక ప్రతిపక్ష పార్టీ గా మేము ప్రశ్నిస్తూనే ఉం టాం అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినప్పటి నుండి రాష్ట్రములో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు, నిరంకుసత్వం, అప్రజాస్వామిక పోకడలపై ద్రుష్టి తప్ప ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడం పైన దృష్టి లేదు కూటమి ప్రభుత్వంనకు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీలో అమలులో దారునుంగా విఫలం కావడం, ప్రజలు నుండి అగ్రహావేశాలు వెళువెత్తడంతో రాష్ట్రం లో ఇంటింటికి పథకాలు ఇస్తానని చెప్పి చంద్రబాబు గెలిచిన తర్వాత పూర్తిగా రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబాన్ని మోసం చేశారు. బాబు ప్రభుత్వం పాలన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వాతంత్ర్యా నంతరం చరిత్రలో ఇటువంటి అరాచక పాలనా, అక్రమ కేసుల బనాయింపు నిరంకుశ పాలన, దుర్మార్గమైన పాలన ఎన్నడూ చూడలేదు అని ఆమె ధ్వజమెత్తారు

## సేవలకు చిరునామా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్




హిరమండలం : సేవకు చిరునామ లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అని శ్రీకాకుళం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె మహేశ్వర రెడ్డి అన్నారు. యోగాంధ్రా విజయోత్స వాలలో భాగముగా స్థానిక ఎస్పీ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రశంసాపత్రాన్ని, జోన్ చైర్మన్ లయన్ పొన్నాడ.రవి కుమార్, నూతన అధ్యక్షురాలు లయన్ డా. పైడి సింధూర అందించి మాట్లాడుతూ యోగాంధ్ర విజయయోత్సవాలలో ఎస్పీ మహేశ్వర రెడ్డి ముఖ్య పాత్ర పోషించి పోలీస్ విభాగంలో అడుగడుగునా సహాయ, సహకారాలు అందించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో యోగాంధ్ర విజయోత్స వాలకు విశాఖపట్టణం వేదిక కాగా, శ్రీకాకుళం జిల్లా నుండి అన్నీ తానై నడిపించారన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యోగాంధ్ర విజయంలో బాగమవ్వటం మాటలకందని ఆనందంగా ఉందని, శ్రీకాకుళం ప్రజలు విజయతీరాలకు చేర్చి, శ్రీకాకుళం జిల్లాను ప్రపంచ స్థాయి గిన్నిస్ బుక్ లో స్థానాన్ని నిలిపారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీకాకుళం యువ కేంద్రమంత్రి, విభాగం, యోగా గురువులు, యోగా సాధకులు, ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ అహర్నిశలు కష్టపడ్డారన్నారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతీ ఒక్కరినీ గుర్తించి, ప్రతీ కార్యక్రమానికి సహకారం అందిస్తున్నారని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్ష బృందానికి ప్రత్యేక అభినందనలన్నారు.

## కేజీబీవీ ని సందర్శించిన ఏపీసి



హిరమండలం : స్థానిక కస్తూరిబా పాఠశాలను జిల్లా సర్వ శిక్ష అభియాన్ ఏపీ సి శశి భూషణ్ రావు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో నూతనంగా ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన ఉపాధ్యాయినీలతో పరిచయ కార్యక్రమం చేసుకొని వారికి పాఠశాలలో అందుతున్న సంక్షేమ పథకాలు ఇతర మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పించారు. దీంతోపాటు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ వారి సామర్థ్యాలపై పలు ప్రశ్నలు వేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు ఒకేషనల్ ట్రైనింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఉండే పలు రికార్డులను వంట గదిలో పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అధ్యాపకులతోనూ పాఠశాల సిబ్బందితోనూ సమావేశం నిర్వహించి పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కొరకు పాఠశాల ఆవరణంలో కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి కృష్ణవేణి తో కలిసి కొన్ని రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఎంపీటీసీ శంకర్రావు, అధ్యాపకులు ఇతర సిబ్బంది ఉన్నారు.

## 265 కోట్ల తో ఉద్దానం
## పేజ్ - 2 మంచినీటి పథకం శంకుస్థాపన
### కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే )



పాతపట్నం : పాతపట్నం నియోజకవర్గంలో బూరగాం గ్రామంలో 265 కోట్ల రూపాయలతో ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకం ప్రాజెక్ట్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు, మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అచ్చెన్నాయుడి ప్రజాదర్బార్



### నిమ్మాడ క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చిన ప్రజలు
### సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

కోటబొమ్మాళి : మండలంలోని నిమ్మాడలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజలు భారీగా తరలివచ్చారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ సమస్యలు, ఆవేదనలు మంత్రి అచ్చెన్నాయుడికి వినిపించారు. ఉపాధి, విద్య, సంక్షేమం తదితర అంశాలపై పెద్ద ఎత్తున వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి ఇది ఒక ప్రయత్నం ఎన్నికలు నిర్వహించాలన్న విజ్ఞప్తులతో పాటు, కొత్త నివాసాలు మంజూరు చేయాలని, షిఫ్ట్ ఆపరేటర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అలాగే, ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు కల్పించాలని, తల్లిదండ్రులు వినతులు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎవరికి అన్యాయం జరగకుండా టి.సిలు స్టడీ సర్టిఫికెట్లు మంజూరు చేస్తాం



టెక్కలి :
శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం పరిధిలో ఉన్న రవీంద్ర భారతి పాఠశాలకు గత మూడు సంవత్సరాలుగా ఎటువంటి అను మతు లు లేనందున ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు టెక్కలి ఎంఈఓ 1 తులసి రావు సీజ్ చేశారు. అక్కడ చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి అన్యాయం జరగకుండా టి.సి లు మరియు స్టడీ సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని అన్నారు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు మండల విద్యాశాఖ అధికారి అందజేస్తారు. 8 ,9, 10 తరగతి విద్యార్థులకు త్వరలో మంజూరు చేస్తామని డిప్యూటీ డిఇఓ పి విలియం తెలిపారు. తల్లిదండ్రులు మరియు విద్యార్థులుకు ఎటువంటి ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా ప్రభుత్వ బడిలో చేరికలు కోసం అడ్మిషన్ డ్రైవ్




కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో నేడు భారీగా అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. అక్కడ ఉపాధ్యాయులు, విద్యా కమిటీ, స్థానిక యువత, పూర్వవిద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలుతో ర్యాలీ నిర్వహించారు. క్రొత్తగా గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు గా పదోన్నతి తో వచ్చిన కె శాంత కుమారి మాట్లాడుతూ ఇప్పుడు ఒకటి నుండి పదవ తరగతి వరకు పూర్తిస్థాయి లో ఉపాధ్యాయ సిబ్బంది వున్నారని మా సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఇప్పటి వరకూ 1 నుండి 10 తరగతులు వరకు 40 అడ్మిషన్ లు కొత్తగా వచ్చాయని ఇంకా చేరే అవకాశాలు వున్నాయని వివరించారు. అలాగే పిల్లలు ప్రభుత్వ బడి గొప్పతనాన్ని నినాదాలతో హెూరెత్తించారు. గ్రామ పెద్ద సింహాచలం మాట్లాడుతూ పిల్లల నమోదు కోసం పాటుపడుతున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇలా చక్కని బోధన చేసే బాధ్యత గల ఉపాధ్యాయులు వుంటఅని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, జె గోవిందరావు, పి షణ్ముఖ రావు, ఎస్ గోవింద రావు, సుజాత, కామేశ్వర రావు, దుబ్బ సంతోష్, సునీల్, లక్ష్మణ రావు, హరకేశ్వర రావు, మురళి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## పింద్రు వాడ యువకులకు డాక్టరేట్



హిరమండలం : మండలంలోని పింద్రువాడ గ్రామానికి చెందిన కరణం వెంకటప్పల నాయుడు లైఫ్ సైన్సెస్ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు. శనివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ విశాఖపట్నంలోని గీతం యూ నివర్సిటీ అధ్యాపకులు ఆచార్య ఎన్ శ్రీనివాస్ పర్యవే క్షణలో ఈ పరిశోధన పూర్తి చేశానని. గత పదహారు సంవత్సరాల నుంచి నూజివీడు ట్రిపుల్ ఐటీలో బయాలజీ అధ్యాపకులుగా పనిచేస్తు న్నారు. 'ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా మరియు ఏలూరుజిల్లాల్లో ఎంపిక చేసిన వ్యవసాయ నేల భూములపై హెవీ మెటల్ విశ్లేషణ' అనే అంశాన్ని తీసుకుని పరిశోధన చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో విధాన రూపకర్తలకు మద్దతు ఇవ్వడం ద్వారా వ్యవసాయ నేలల్లో ఉన్న లోహ సాం ( ద ా త ా న ం స్థాపించడానికి వీరి ప ా రి శ ో ద . ా న తో డ్ప డ ు త ు ం ది. అంతేగాక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులు, ప్రజలలో అవగాహన కల్పించి కలుషితమైన ఆహార గొలుసుల ద్వారా ఆరోగ్య ప్రమా దాలను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక నేల క్షీణతను తగ్గించడానికి పర్యావ రణ అనుకూల ప్రత్యామ్నాయాల వాడకాన్ని ప్రోత్సహి స్తుంది. సమగ్ర కరణం వెంకటప్పల నాయుడు పేర్కొన్నారు. డాక్టరేట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు, సోదరులు, గ్రామస్తులతో పాటు పనిచేస్తున్న విద్యాసంస్థలోని అధికారులు, అధ్యాపకులు నాయుడికి అభినందనలు తెలియజేశారు

## నిరుపేద కుటుంబానికి టెక్కలి బిజెపి నాయకులు నిత్యవసర సరుకులు పంపిణీ




టెక్కలి టెక్కలి నియోజకవర్గం టెక్కలి ఆది ఆంధ్ర వీధికి చెందినటువంటి బిజెపి మండల ఉపాధ్యక్షులు పెనిమి%శీ%టి ఉమాబాబు యొక్క సంబంధికులు ఇటీవలి నిరుపేద కుటుంబానికి చెందిన పెనిమింటి జగదీష్ హఠాత్ మరణం చెందడం జరిగింది దీనికి టెక్కలి బిజెపి నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అతను భార్య పినిమింటి దన లక్ష్మికి నిత్యవసర సరుకులు అందజేసి తమవంతు సహకారం అందించడం జన్ని పరమేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు గూ న.మీనా కుమార్, నియోజకవర్గ కోబికన్వీనర్ నడిపూరి లక్ష్మీనారాయణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ధవళ వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు పిట్ట రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

### తడి పొడి చెత్త లను
## వేరువేరు డబ్బాలలో వేయాలి



హిరమండలం :
గృహాల్లో తడి పొడి చెత్త లను ప్రభుత్వం అందించిన రెండు డబ్బాల్లో వేరువేరుగా వేయాలని డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు కోరారు. శనివారం గులుమూరు సచివాలయ పరిధిలో తడి పొడి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వము చెత్త సేకరణ పై నిర్వహిస్తున్న ఐ వి ఆర్ ఎస్ పై కూడా అవగాహన కల్పించారు. నిత్యము చెత్త సేకరణకు మీ గ్రామాలలో ఇంటింటికి చెత్త రిక్షా బండి వస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ తడి పొడి చెత్తలు వేరు చేయటం వలన సేకరణ చేసే వారికి సులభంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి కోటేశ్వరరావు పంచాయితీ కార్యదర్శి మంగమ్మా, ఇతర సిబ్బంది ఉన్నారు.




# నిఖత్ శుభారంభం

హైదరాబాద్: జాతీయ మహిళల ఎలైట్ బాక్సింగ్‌లో స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ శుభారంభం చేసింది. శనివారం సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో మహిళల 48-51 కేజీల విభాగంలో నిఖత్ 4-1తో రాశి శర్మను ఓడించింది. ఈ పోరులో ప్రత్యర్థి నుంచి నిఖత్ గట్టిపోటీ ఎదుర్కొంది. ఒక దశలో రాశిదే పైచేయిగా కనిపించింది. ఆమె పంచ్‌కు నిఖత్ ముక్కుకు దెబ్బ తగిలి రక్తం కారింది. కానీ పోరాటం కొనసాగించిన తెలంగాణ అమ్మాయి.. ఆఖరికి పైచేయి సాధించింది. యశి శర్మ (తెలంగాణ) కూడా తొలి రౌండ్లో గెలిచింది. 60-65 కేజీల విభాగంలో యశి 5-0తో మోనిషా (తమిళనాడు)ను చిత్తు చేసింది. మరో బౌట్లో పూజ (60-70 కేజీ) ఓడిపోయింది. గీతిమోని (సాయ్)తో బౌట్లో ప్రత్యర్థి పంచ్‌లకు పూజ తాళలేకపోవడంతో రిఫరీ పోటీని ఆపేశాడు. 57-60 కేజీల్లో మనీషా మౌన్ (టాప్స్) 3-1తో వంశిక (హరియాణా)ను ఓడించింది. హరియాణా బాక్సర్ నీతు (45-48 కేజీ) 5-0తో రజనీ సింగ్ (ఉత్తర్ ప్రదేశ్)పై గెలిచింది.



# జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ భవిష్యత్తు ఏంటి?




బూమ్.. బూమ్.. బుమ్రా.. టీమ్‌ఇండియా అమ్ముల పొదిలో అతడో అద్భుత అస్త్రం. అతడి పేరు చెబితేనే ప్రత్యర్థి బ్యాటర్లకు హడల్. అతడి చేతిలోంచి బ్రహ్మాస్త్రాల్లాంటి బంతులు రాకెట్‌వేగంతో దూసుకొస్తుంటే.. వాటిని ఎదుర్కోవడం కొమ్ములు తిరిగిన బ్యాటర్లకు కూడా సవాలే. కానీ అలాంటి బుమ్రా ఇప్పుడు వెన్ను గాయంతో సతమతమవుతున్నాడు! వర్క్‌లోడ్‌తో తన పరిధి తగ్గించుకుంటున్నాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో కొన్ని మ్యాచ్‌లకే పరిమితం కాబోతున్నాడు! మరి టెస్ట్ ఫార్మాట్‌లో జస్ప్రీత్ బుమ్రా భవిష్యత్తు ఏంటి?! ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రా ) గాయపడ్డాడు. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా దూరమయ్యాడు. ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరఫున తిరిగి మైదానంలో అడుగుపెట్టాడు. ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌తో మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేశాడు. అయితే బుమ్రా మునుపటిలా పూర్తి ఫిట్‌గా అయితే లేడు! వర్క్‌లోడ్ నేపథ్యంలో అతడు ఇంగ్లాండ్ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ముందుగానే ప్రకటించాడు. అయితే అవి ఏఏ మ్యాచ్‌లన్నది మాత్రం వెల్లడించలేదు.లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. 24.4 ఓవర్లపాటు బౌలింగ్ చేసి 83 పరుగులిచ్చి 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అంతగా ప్రభావం చూపలేదు. 19 ఓవర్లు బౌలింగ్ చేసి 57 పరుగులిచ్చాడు. వికెట్లు మాత్రం తీసుకోలేకపోయాడు. ఇలా మొత్తంగా మొదటి టెస్ట్ మ్యాచ్‌లో 43.4 ఓవర్లపాటు బౌలింగ్ చేశాడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇన్ని ఓవర్లు బుమ్రా వేయడం అనేది ఓ రకంగా రిస్క్ తీసుకోవడమే. అందుకే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఆడటం లేదని సమాచారం. అధికారికంగా మాత్రం ఇప్పటి వరకు ధ్రువీకరించలేదుటీమ్‌ఇండియాకూ కలవరమే!లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ జూన్ 24న ముగిసింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్ట్ మ్యాచ్ జులై 2 నుంచి ప్రారంభం కానుంది. అంటే రెండు టెస్ట్‌మ్యాచ్‌లకు మధ్య ఏడు రోజుల సమయం ఉంది. అయినా బుమ్రా రెండో మ్యాచ్ ఆడటంపై సందేహంగానే ఉంది. మూడో టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ వేదికగా జులై 10 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు మాత్రం బుమ్రా అందుబాటులో ఉంటాడనే వార్తలు వినవస్తున్నాయి. అంటే మ్యాచ్‌కు.. మ్యాచ్‌కు మధ్య ఇన్ని రోజులు విరామం బుమ్రాకు కావాల్సి వస్తోంది! ఓ రకంగా ఇది టీమ్‌ఇండియాను కలవరపరిచే విషయమే. అంతే కాకుండా ఇది బుమ్రా టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై కూడా అనేక సందేహాలను లేవనెత్తుతోంది. ఫిట్‌నెస్ సమస్యలతోనే అతడు కెప్టెన్ రేసు నుంచి కూడా తప్పుకున్న విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో.. బుమ్రా భవిష్యత్తులో సుదీర్ఘ కాలం టెస్ట్ క్రికెట్‌కు భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించలేదని పలువురు క్రికెట్ విశ్లేషకులు కుండబద్దలు కొడుతున్నారు. అతడు ఇకపై వైట్‌బాల్ క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తాడేమో.. అని పలువురు టీమ్‌ఇండియా అభిమానులూ అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికిప్పుడు సాధ్యం కాదు.. బుమ్రా స్థానాన్ని మరో బౌలర్‌తో భర్తీ చేయడం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే సూచనలు కనిపించడం లేదు. కానీ.. ప్రత్యామ్నాయ బౌలర్‌ను తయారు చేసుకోవాల్సిన బాధ్యత టీమ్‌ఇండియా కోచ్, యాజమాన్యంపై ఉంది. అలాగే ఫిట్‌నెస్ సమస్యలతో ఇంగ్లాండ్ సిరీస్‌కు ఎంపిక కాని మహమ్మద్ షమీ (%వీశ్రీఘ్మఎవవం వాఘ్మఎఱ%) విషయంలోనూ ఇదే సూత్రం వర్తిస్తుంది! ప్రస్తుతం టెస్ట్ జట్టులో బుమ్రా తర్వాత 37 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన మహ్మద్ సిరాజ్ (%వీశ్రీఘ్మఎవవం వాఱతీఘ్మ%) సీనియర్ బౌలర్‌గా ఉన్నాడు. అతడు కూడా ఈ మధ్య ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. తర్వాత ఆకాశ్‌దీప్‌నకు 7, ప్రసిద్ధ్ కృష్ణకు 4 టెస్ట్ మ్యాచ్‌ల అనుభవం ఉంది. ఇక యువ బౌలర్ అర్షదీప్ సింగ్ ఇంత వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా సమీప భవిష్యత్తులో బౌలింగ్ పరంగా తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే సూచనలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో యువ బౌలర్లకు ఇదే అద్భుత అవకాశమూ కానుంది. చక్కటి ప్రతిభ చాటి, జట్టులో సుస్థిర స్థానం పొందేందుకు ఇంతకంటే చక్కటి




## హేజిల్‌వుడ్ అదుర్స్‌విండీస్‌తో తొలి టెస్టులో ఆసీస్ ఘనవిజయం

బ్రిడ్జ్‌టౌన్: వెస్టిండీస్‌తో మూడు టెస్టుల సిరీస్ తొలి మ్యాచ్‌ను పేలవంగా ఆరంభించిన ఆస్ట్రేలియా.. ఘనంగా ముగించింది. మూడు రోజుల్లోనే మ్యాచ్‌ను పూర్తి చేసిన ఆ జట్టు.. 159 పరుగుల తేడాతో విజయం సాధించింది. 301 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్.. జోష్ హేజిల్‌వుడ్ (5/43), నాథన్ లైయన్ (2/20)ల ధాటికి 33.4 ఓవర్లలో 141 పరుగులకే కుప్పకూలింది. ఒక దశలో 86 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన కరీబియన్ జట్టు.. జస్టిన్ గ్రీవ్స్ (38), షమర్ జోసెఫ్ (44)ల పోరాటంతో ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. అంతకుముందు రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 310 పరుగులకు ఆలౌటైంది.

ట్రావిస్ హెడ్ (61), వెబ్‌స్టర్ (63), అలెక్స్ కేరీ (65) రాణించారు. విండీస్ బౌలర్లలో షమర్ జోసెఫ్ (5/87) మరోసారి ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 180 పరుగులకే ఆలౌట్ కాగా.. విండీస్ 190 పరుగులు చేసింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ అర్ధశతకాలు సాధించిన హెడ్ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. రెండో టెస్టు గురువారం మొదలవుతుంది.




## 100 మీటర్లు.. 9.75 సెకన్లలో

కింగ్‌స్టన్: జమైకా స్టార్ స్ప్రింటర్ కిషేన్ థాంప్సన్ అదరగొట్టాడు. 100 మీటర్ల పరుగును 9.75 సెకన్లలోనే పూర్తి చేసి ఔరా అనిపించాడు. జమైకా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కిషేన్ ఈ టైమింగ్ నమోదు చేశాడు. గత పదేళ్ల కాలంలో 100 మీటర్ల పరుగులో నమోదైన అత్యుత్తమ వేగం ఇదే. పారిస్ ఒలింపిక్స్‌లో కిషేన్ రజతం గెలిచాడు. వంద మీటర్లలో ప్రపంచ రికార్డు ఉసేన్ బోల్ట్ (9.58 సె) పేరిట ఉంది. "ఈ ప్రదర్శన నాకేం ఆశ్చర్యాన్ని కలిగించలేదు. నా సత్తాపై నమ్మకముంది. ప్రపంచ రికార్డు బద్దలు కొట్టినా కూడా నేనేం ఆశ్చర్యపోను" అని కిషేన్ తెలిపాడు. ఈ రేసులో ఒబ్లిక్ సెవిల్ (9.83 సె) రెండో స్థానంలో నిలవగా.. అకీమ్ బ్లేక్ (9.88 సె) మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. మహిళల 100 మీటర్ల పరుగులో టీనా క్లేటాన్ మెరిసింది. ఫేవరెట్లు షెల్లీ ఆన్ ఫ్రేజర్, షెరికా జాక్సన్‌లను వెనక్కి నెట్టి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. క్లేటాన్ 10.81 సెకన్లలో లక్ష్యాన్ని చేరింది. షెరికా (10.88 సె) రెండు, షెల్లీ ఫ్రేజర్ (10.91 సె) మూడు స్థానాలు దక్కించుకున్నారు.




# ఆమె ఇమేజ్ డ్యామేజ్ కంట్రోల్ అయినట్లేనా?

%బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ స్పై థ్రిల్లర్ 'వార్ 2' ఈ ఏడాది ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రూపొందిన ఈ సినిమాలో హీరోగా హృతిక్ రోషన్ నటించాడు. సూపర్ హిట్ మూవీ 'వార్' కి సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. వార్ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో సహజంగానే వార్ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ ఈ సినిమాలో నటించడం వల్ల అంచనాలు మరింతగా పెరిగాయి. గతంలో ఎప్పుడూ ఏ బాలీవుడ్ మూవీకి లేని బజ్ ఈ సినిమాకు క్రియేట్ అయింది. ఈ సినిమాతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్న నేపథ్యంలో అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ నటించింది. హృతిక్ రోషన్‌కి జోడీగా కియారా అద్వానీ నటించింది. ఈ సినిమాలో కియారా అద్వానీ పాత్ర గురించి మొదటి నుంచి ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేశారు. టీజర్ విడుదల తర్వాత సినిమాపై ట్రోల్స్ వచ్చాయి. ముఖ్యంగా టీజర్‌లో కియారా అద్వానీ బికినీ షార్ట్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. రామ్ గోపాల్ వర్మ వంటి స్టార్ కూడా వార్ 2 లో కియారా అద్వానీ బికినీ ట్రీట్ కోసం అయినా చూడొచ్చు అంటూ కామెంట్ చేశాడు. టూ పీస్ బికినీలో కియారా అద్వానీ లుక్‌కి అంతా ఫిదా అయ్యారు. సినిమాలో ఆమె పాత్ర కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. టీజర్‌లో కియారా అద్వానీని బికినీలో చూపించడంతో అంతా కూడా సినిమా మొత్తం ఆమె గ్లామర్ డాల్‌గానే కనిపించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఇలాంటి స్టార్ హీరోల మల్టీస్టారర్ సినిమాల్లో కచ్చితంగా హీరోయిన్స్‌కి పెద్దగా ప్రాముఖ్యత ఉండదు. కియారా అద్వానీ విషయంలోనూ అదే జరగడం ఖాయం అనుకున్నారు. కానీ వార్ 2 లో కియారా అద్వానీ వేసిన పాత్ర కూరలో కరివేపాకు పాత్ర కాదట. ఆమె యాక్షన్ సన్నివేశాల్లోనూ కనిపించబోతుందట. ఏకంగా ఇద్దరు హీరోల్లో ఒక హీరోతో ఈమె ఫైట్ ఉంటుందని అంటున్నారు. ఆ హీరో ఎవరు అనేది తెలియాలి అంటే సినిమా విడుదల అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందేతాజాగా సినిమా 50 రోజుల్లో విడుదల కాబోతుంది అంటూ కౌంట్ డౌన్ షురూ చేశారు. ఆ సమయంలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్, కియారా అద్వానీల ఫోటోలను షేర్ చేశారు. ఆ ఫోటోల్లో కియారా అద్వానీ యాక్షన్ మూడ్‌లో ఉంది. బ్లాక్ డ్రెస్‌లో కియారా అద్వానీ గన్ పట్టుకుని కనిపించింది.

# ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతోంది.



టాలీవుడ్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు పేరు చెప్పగానే అభిమానులకు గుర్తొచ్చేది గ్లామర్, నటన. సినిమాల్లో స్టార్‌గా ఎదిగినా, ఆమె వ్యక్తిగత జీవితంలోని కొన్ని మూమెంట్స్ ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి. అయితే లేటెస్ట్ గా, ఆమె స్కూల్ జీవితానికి సంబంధించిన ఓ ఫోటో ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతోంది. ఇది చూసిన వారంతా ఆమె చదువులోనూ పర్ఫెక్ట్ అనే విషయాన్ని గుర్తుచేసుకుంటున్నారు. సమంత స్కూలింగ్ ను గుర్తు చేసే ఈ ఫోటోలో ఆమె 10వ తరగతి మార్క్‌షీట్ కనిపిస్తోంది. ఇందులో మాథ్స్‌లో 100, ఇంగ్లీష్‌లో 90 మార్కులతో పాటు ఇతర సబ్జెక్టుల్లోనూ మంచి స్కోర్లు నమోదయ్యాయి. కానీ దీనికంటే ఆసక్తికరమైనది ఆమె టీచర్ రాసిన ఒక నోట్. ఆమె పాఠశాలకు ఒక ప్రయోజనం.. అనే ఆ లైన్ అభిమానుల గుండెల్లోకి వెళ్లిపోయింది. చదువులోనూ సామ్ ఎంతో ప్రతిభావంతురాలన్న దానికి ఇది నిదర్శనమైంది. ఇది వైరల్ కావడంతో ఆమె కూడా తలచుకుని స్పందించింది. "హహా, ఇది మళ్లీ వచ్చిందా? ఆహా!" అంటూ సామంత తన స్టోరీలో షేర్ చేస్తూ సరదాగా స్పందించింది. పెద్దగా క్లారిటీ

# శ్రీలీల, సాయిపల్లవి ఒకే మైండ్ సెట్ తోనా!



తండేల్‌తర్వాత సాయి పల్లవి మళ్లీ వెండి తెరపై కనిపించలేదు. చూస్తుంటే సాయి పల్లవి ఇదే చివరి తెలుగు సినిమాలా కనిపిస్తుంది. తండేల్ తర్వాత సాయి పల్లవి మళ్లీ వెండి తెరపై కనిపించలేదు. చూస్తుంటే సాయి పల్లవి ఇదే చివరి తెలుగు సినిమాలా కనిపిస్తుంది. అవును తండేల్ తర్వాత ఇంతవరకూ ఏ తెలుగు సినిమాకు కమిట్ అవ్వలేదు. అవకాశాలు రాక కమిట్ అవ్వలేదేమో అన్న సందేహం నేపథ్యంలో అందుకు ఛాన్సే లేదు. సాయి పల్లవి నటించాలి గానీ నిర్మాతలు ఇంటి ముందునుంచుంటారు. ఆమె డేట్ల కోసం స్టార్ డైరెక్టర్లే ఎదురు చూస్తున్నారు. ఇక్కడ అవకాశాలు రాకపోవడం అన్న మాట లేదుఅయితే ఆమెని పాత్ర కోసం ఒప్పించడం అన్నది ఏ డైరెక్టర్ కి అయినా కత్తి మీద సాములాంటిందే. ఎందు కంటే ఆమెని పాత్రతో మెప్పించడం అన్నంది అంద ఈజీ కాదు. ఇంకా ఆ రకంగా దర్శకులు వెనక్కి తగ్గు తుండొచ్చు. బాలీవుడ్ లో మాత్రం వరుస కమిట్ మెంట్లు ఇస్తుంది. ప్రస్తుతం %-%రామాయణం%-%లో నటిస్తోంది. ఇందులో అమ్మడు సీత పాత్రలో అలరించనుంది.

# మిల్కీ బ్యూటీ క్రేజీ లైనప్



ఇక అజయ్ దేవగణ్, డైరెక్టర్ జగన్ శక్తితో కలిసి చేస్తున్న రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. ఇండస్ట్రీలోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫామ్ ను కంటిన్యూ చేస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పటికి కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న తమన్నా మొన్నీమధ్య ఓదెల2 సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చింది. తమన్నా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల2 భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. ఓదెల2 తర్వాత రైడ్2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసి ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న తమన్నా చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులున్నాయి. ఓదెల2 తర్వాత తమన్నా తెలుగులో మరో సినిమాకు సైన్ చేయకపోయినా బాలీవుడ్ లో మాత్రం అమ్మడు పలు సినిమాలకు సైన్ చేసింది. తమన్నా లైనప్, ఆ సినిమాల డైరెక్టర్లు చూస్తుంటే తమన్నా అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి పెరుగుతుంది. బాలీవుడ్ లోని స్టార్ డైరెక్టర్లతో తమన్నా సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్కీ బ్యూటీ రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఓ బయోపిక్ లో నటించనుంది. జాన్ అబ్రహం మరియు రోహిత్ శెట్టి కలయికలో వస్తోన్న ఓ బయోపిక్ లో తమన్నా ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. దాంతో పాటూ బాలీవుడ్ హిట్ మూవీ నో ఎంట్రీకి సీక్వెల్ గా వస్తోన్న నో ఎంట్రీ2 లో తమన్నాకు అవకాశం లభించిందని సమాచారం. అనీస్ బాజ్మీ దర్శకత్వంలో వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆల్రెడీ డైరెక్టర్ తమన్నాకు నెరేషన్ ఇవ్వగా కథ నచ్చి ఆమె సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. త్వరలోనే షూటింగ్ ను మొదలుపెట్టి, కుదిరితే ఈ ఏడాదే సినిమాను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోందిఇక రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న రేంజర్ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు.

# ఇ'వార్ 2' అంచనాలు పెంచే ఆ ఒక్కటీ రెడీ



న్టీఆర్ బాలీవుడ్‌లో 'వార్ 2' సినిమాతో ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెల్సిందే. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న వార్ 2 లో ఎన్టీఆర్ విలన్ పాత్రను పోషిస్తున్నాడనే వార్తలు వచ్చాయి. పూర్తిగా విలన్ పాత్ర కాకపోవచ్చని, నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర అయ్యి ఉంటుందని, క్లైమాక్స్‌లో పాత్రలో మార్పు ఉండవచ్చని ఎవరికి తోచిన విధంగా వారు ఊహించేసుకుంటున్నారు. సినిమా విడుదల తేదీ సమీపిస్తోంది. ఆగస్టు 15న విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. సరిగ్గా 50 రోజులు మాత్రమే మిగిలి ఉంది. అయితే ఇప్పటి వరకు సినిమా ప్రమోషన్ హడావిడి మాత్రం మొదలు పెట్టలేదు. సౌత్ సినిమాలు విడుదలకు రెండు నెలల నుంచే ప్రమోషన్ సందడి షురూ చేస్తారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా విడుదల చేసిన టీజర్‌కి నెగటివ్ టాక్ వచ్చింది. సినిమా స్థాయి తగ్గిందంటూ విశ్లేషకులు సైతం కామెంట్స్ చేశారు. అయితే టీజర్ చేసిన డ్యామేజీని కంట్రోల్ చేసి కచ్చితంగా సినిమాకు మేకర్స్ హైప్ తీసుకు వస్తారనే విశ్వాసంను ఎన్టీఆర్ ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాలో ఒక ప్రత్యేక పాట ఉంటుందట. ఆ ఒక్క పాటలో హృతిక్ తో కలిసి ఎన్టీఆర్ డాన్స్ చేస్తాడు. ఆ పాట కచ్చితంగా ఆ భాష.. ఈ భాష అని కాకుండా అన్ని భాషల నుంచి ప్రేక్షకులను సినిమా వైపు తిప్పుకునేలా చేస్తుందట. అందుకే ఈ సినిమా నుంచి ఆ పాట కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చిత్ర యూనిట్ సభ్యులు ఆ పాట గురించి బాగా హైప్ ఇస్తున్నారు. హృతిక్ గాయం కారణంగా ఆలస్యం అవుతూ వచ్చిన ఆ పాట దాదాపు రెడీ కావడంతో విడుదలకు సిద్ధం చేస్తున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఆ పాటలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయని, అలాగే మంచి డాన్స్‌ను కూడా ప్రేక్షకులు చూస్తారని సమాచారం అందుతోంది. పాట సౌత్ ఆడియన్స్‌ను సైతం మెప్పించే విధంగా ఉంటుంది. వార్ 2 స్థాయిని పెంచాలంటే ఆ పాట మరో లెవల్‌లో ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే పాట విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. త్వరలోనే ఆ పాట విడుదల కావడం ఖాయం, ఆ తర్వాత సినిమా స్థాయి పెరగడం కూడా ఖాయం అని బాలీవుడ్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తుంది. ఆగస్టు 15న వార్ 2 తో పాటు సూపర్ స్టార్ రజనీకాంత్ కూలీ సినిమాను సైతం భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. కూలీ సినిమా పాన్ ఇండియా రేంజ్ ఉన్న సినిమా కావడంతో కచ్చితంగా వార్ 2 సినిమాకు కొంత డ్యామేజీ కలిగించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# స్మార్ట్ బ్యూటీ ఇక్కడ ఫోకస్ చేస్తుందా..?



ఐతే ఈ రెండు సినిమాల మీద అంచనాలు భారీగా ఉన్నాయి కాబట్టి తప్పకుండా నిధికి మంచి సక్సెస్ పడేలా ఉన్నాయని చెప్పొచ్చుఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ మళ్లీ టాలీవుడ్ మీద ఫోకస్ చేస్తున్నట్టు తెలుస్తుంది. తెలుగులో మిస్టర్ మజ్ను, సవ్యసాచి సినిమాలు చేసిన అమ్మడు ఆ తర్వాత పూరీ తీసిన ఇస్మార్ట్ శంకర్ తో హిట్ అందుకుంది. ఐతే ఇస్మార్ట్ శంకర్ తర్వాత అయినా అమ్మడు వరుస ఛాన్స్ లు అందుకుంటుంది అనుకుంటే ఇక్కడ అవకాశాలు వస్తున్నా కోలీవుడ్ కి షిఫ్ట్ అయ్యింది. అక్కడ సినిమాలు చేసి మంచి ఫ్యాన్ బేస్ ఏర్పరచుకుంది నిధి. ఐతే మళ్లీ తెలుగు పరిశ్రమ ఆఫర్లు రాగానే ఇక్కడకు వచ్చింది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమా చేసింది. ఆ సినిమా నెక్స్ట్ మంత్ రిలీజ్ అవుతుంది. ఈ సినిమాతో పాటు రెబల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్ సినిమాలో కూడా నటించి నిధి అగర్వాల్. రాజా సాబ్ లో మాళవిక మోహనన్ కి గట్టి పోటీ ఇచ్చేలా నిధి అగర్వాల్ రోల్ ఉంటుందని తెలుస్తుంది. తెలుగులో రెండు భారీ సినిమాలతో మరోసారి ఇక్కడ తన లక్ టెస్ట్ చేసుకుంటుంది అమ్మడు. ఐతే ఈ రెండు సినిమాల మీద అంచనాలు భారీగా ఉన్నాయి కాబట్టి తప్పకుండా నిధికి మంచి సక్సెస్ పడేలా ఉన్నాయని చెప్పొచ్చు. వీరమల్లు సినిమా వాయిదా పడుతూ వచ్చింది. ఆ సినిమాను కూడా క్రిష్ డైరెక్షన్ లో మొదలై జ్యోతి కృష్ణ మధ్యలో టేకప్ చేయాల్సి వచ్చింది. ఐతే ఆ సినిమా ఎలా ఉన్నా ప్రభాస్ రాజా సాబ్ మాత్రం నిధి కి మళ్లీ కిక్ ఇచ్చేస్తుందని అంటున్నారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana Cell: 9705043131, 9948462690